# ఘనంగా రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



16లో...


నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 19, జూలై 2023 16 పేజీలు


## కార్మికుల సమ్మెతో...

# పడకేసిన పారిశుద్ధ్యం




- కుప్పలుగా చెత్త, దుర్గంధంలో మురికి కాలువలు
- పల్లెలలో విజృంభిస్తున్న విష జ్వరాలు
- గ్రామాలలో సర్పంచ్‌ల అవస్థలు

మునుగోడు, ప్రభాతవార్త : గ్రామాలలో పేరుకుపోయిన చెత్తను మురికి కాలువలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెబాట పట్టారు. ప్రతి ఇంటిలో నిల్వ ఉంచిన చెత్తను తొలగిస్తూ, ప్రతి ఇంటికి మంచినీరును అందిస్తూ, ప్రతి విద్యుత్ స్థంభానికి వీధిదీపాలు వెలిగించి గ్రామాన్ని వెలుగులు నింపి గ్రామానికి కవచంగా నిలిచారు. అటువంటి గ్రామపంచాయితీ కార్మికులు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం అందించాలని, అనారోగ్య పరిస్థితుల్లో కార్పోరేట్ వైద్యం అందించాలని, ప్రమాద బీమా కల్పించాలనే డిమాండ్లతో 13రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి



2 లో..



# సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్
- శ్రమ దోపిడికి గురవుతున్న కాంట్రాక్టు ఉద్యోగులు
- ఈ నెల 20న ఎస్‌పిడి కార్యాలయ ముట్టడి

ప్రభాతవార్త, సూర్యాపేట : ఏళ్ల తరబడి కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలు చేస్తున్నారు. చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు గడవడం భారంగా పరిణమించింది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు. ఉద్యోగ భద్రత అసలే లేదు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని దశల వారీగా పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. సమస్యలు సమస్యగానే మిగిలిపోయాయి. కెజిబివి, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కాక మరోసారి పోరాటానికి సిద్ధమవుతున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రతతో పాటు బేసిక్ పే ఇవ్వాలని


2లో...

# సాదా బైనమాల సాగదీత ఇంకెన్నాళ్ళు

- రైతులకు తప్పని ఎదురుచూపులు
- ఆఫీసులోనే మూలుగుతున్న దస్త్రాల కట్టలు

గుండాల, ప్రభాతవార్త : ముచ్చటగా మూడేళ్ళ గడిచిపోతున్న సాదా బైనామాల ధరఖాస్తులు రెవెన్యూ కార్యాలయంలోనే కట్టలుగా ములుగుతున్నాయి. ఫలితంగా రెవెన్యూ సమస్యలు గ్రామీణ ప్రాంతంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇదిలా ఉంటే జూన్ 2,2014కు ముందు తెల్ల కాగితాల మీద క్రయవిక్రయాలు జరిపిన చిన్న, సన్నకారు రైతుల భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం సాదా బైనామాల కింద మీ సేవ కేంద్రాల ద్వారా రైతులు నుండి ధరఖాస్తులు స్వీకరించింది. ఈ ప్రక్రియ 10 నవంబర్ 2020 వరకు కొనసాగింది. ముచ్చటగా మూడేళ్ళు గడిచిపోతున్న

వివరాలు 2 లో..



# సాగర్ జలాశయ నీటిమట్టం స్వల్ప పెరుగుదల

నాగార్జునసాగర్, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ మంగళవారం సాయంత్రానికి 517.80 అడుగులకు చేరింది. సాగర్ జలాశయం పూర్తి నీటిమట్టం 590 అడుగులు కాగా కనీస నీటిమట్టం 510 అడుగులు. సాగర్ కుడి, ఎడమ ప్రధాన విద్యుత్ కేంద్రాలకు నీటి విడుదల లేదు. ఎస్‌ఎల్‌బిసి ద్వారా 1350 క్యూసెక్కువే నీటి విడుదల జరుగుతుంది.



# ఆటో బోల్తా

ఇద్దరు మృతి...పలువురికి గాయలు





పెద్దఅడిశర్లపల్లి, ప్రభాతవార్త : ప్రమాదావశాస్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరు మృతి పలువురికి గాయలు ఆయన సంఘటన మండలంలోని అజ్మాపురం గ్రామ శివార్లులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొండమల్లేపల్లి నుండి అజ్మాపురం వస్తున్న ఆటో అజ్మాపురం గ్రామ సమీపంలో రోడ్డు వెంబడి ఫైబర్ చాంబర్ ఏర్పాటు కోసం త్రవ్వగా మిలిగిన మట్టిని దిబ్బను చదును చేయకపోవడంతో ఆటో డ్రైవర్ వేగంగా మట్టి కుప్పను ఎక్కడంతో ఆటో అదుపుతప్పి

2లో...

# కార్మికుల సమ్మెతో... పడకేసిన పారిశుద్ధ్యం

మొదటి పేజీ తరువాయి






పేరుకుపోయింది. మురికి కాలువలు వ్యర్థ పదార్థాలతో నిండి దుర్గంధమయంగా మారింది. ప్రతి ఇంటికి మంచినీరు అందక గ్రామ ప్రజలు పాట్లు పడుతున్నారు. కొన్ని వీధులలో వీధిలైట్లు వెలగక చీకట్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఆందోళనతో బ్రతుకుతున్నారు. రోజు రోజుకు గ్రామాలలో పరిస్థితి అధ్వాన్నంగా మారుతూ పారిశుద్ధ్యంతో పడకేసింది. అసలే వానాకాలం అందులోను గ్రామాలు అపరిశుభ్రంగా మారడంతో ఈగలు, దోమలు విపరీతంగా పుట్టుకొస్తున్నాయి. సీజనల్ వ్యాధులు తలెత్తకుండా వీధుల గుండా మురికి కాలువల లో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో పల్లెల్లో అంటువ్యాధులు, విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రి పాలవుతూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయితీ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెబుతున్నప్పటికీ ప్రజలు ఆశించిన మేర పారిశుద్ధ్య పనులు జరగడం లేదని పలువురు గ్రామస్తులు వార్డ్ సభ్యులను, గ్రామ సర్పంచ్‌లను నిలదీస్తున్నారు. చేసేదేమీ లేక కొన్ని గ్రామాలలో సర్పంచులే ట్రాక్టర్ డ్రైవర్లుగా మారి చెత్తా చెదారం తొలగిస్తున్నారు. అక్కడక్కడ ప్రైవేట్ కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ కార్మికుల వద్దకు సమ్మెలో ఉన్న గ్రామపంచాయితీ కార్మికులు వెళ్లి తమ బాధను వివరించి మా న్యాయమైన సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరడంతో వారు పనులు మానేశారు. పేరుకుపోయిన చెత్తను, నిండిపోయిన కాలువలను శుద్ధి చేయడం కోసంనియమించిన తాత్కాలిక కూలీలు రాకపోవడంతో గ్రామాలలో సర్పంచ్‌ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో గ్రామపంచాయితీ కార్మికులు తమ ప్రాణాలను సైతం అడ్డుపెట్టి గ్రామాలలో పేరుకుపోయిన చెత్తను, మురికిని తొలగిస్తూ ప్రజలకు సేవలందించారు. అటువంటి పరిస్థితుల్లో అండగా ఉన్న గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సమస్యలు ప్రజా ప్రతినిధులు, అధికారులకు తలనొప్పిగా మారింది. వెంటనే ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే గ్రామాలు కంపు కొట్టే పరిస్థితి ఖాయమని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 20న టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టేట్ ప్రాజెక్టు డిపార్టుమెంట్ కార్యాలయ ముట్టడి చేపట్టేందుకు పిలుపునిచ్చారు. ఈ మేరకు రెండు, మూడు రోజులుగా యుటిఎఫ్ నాయకులు పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరిస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగులను ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 2004లో కెజిబివిలను ప్రారంభించింది. నాటి నుండి కాంట్రాక్టు పద్ధతిపైనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. గతంలో పలు దఫాలుగా ఆందోళనలు చేపట్టగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప అమలుకు నోచుకోలేదని యుటిఎఫ్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది మే నెలలో రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రజాప్రతినిధులు, మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. మే 22న జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఏప్రిల్ 27న కెజిబివి, యుఆర్ఎస్ ఉద్యోగుల సదస్సు నిర్వహించి దశల వారీగా ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించి ఆందోళనలు చేశారు. దశాబ్ది ఉత్సవాల కారణంగా జూన్ 24న జరపతలపెట్టిన ఛలో ఎస్‌పిడి కార్యాలయ ముట్టడిని విరమించుకున్నారు. నేటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో తిరిగి ఈ నెల 20న స్టేట్ ప్రాజెక్టు డిపార్టుమెంట్ కార్యాలయ ముట్టడిని నిర్వహించాలని నిర్ణయించి మరోమారు దశల వారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే దశల వారీ ఆందోళన షెడ్యూల్ నిర్ణయించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తామని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఎస్‌వోను ప్రిన్సిపాల్‌గా, పిజిసిఆర్‌టిలను జెఎల్‌లుగా, సిఆర్‌టిలను స్కూల్ అసిస్టెంట్‌లుగా, పిఈటిలను పిడిలుగా గుర్తించి బేసిక్ పే ఇవ్వాలని కోరుతున్నారు. పిఆర్‌సి సిఫారసుల మేరకు కెజిబివి కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతి సంవత్సరం రూ. 1000 ఇంక్రిమెంట్ ఇవ్వాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. హాస్టల్ నిర్వహణకై కేర్ టేకర్‌ను నియమించాలని సిఆర్‌టిలకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలి. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీకి అనుగుణంగా కెజిబివి, యుఆర్ఎస్ ఎస్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. అవసరమైతే సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించి సర్వీస్ క్రమబద్ధీకరించాలంటున్నారు. హెల్త్ కార్డులు జారీ చేసి నగదు రహిత వైద్యం అందించాలని కోరుతున్నారు. మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వాహణ అదనపు బాధ్యతల నుండి స్పెషల్ ఆఫీసర్లను తప్పించాలి. బాలికలకు కాస్మోటిక్ చార్జీలు, శానిటరీ కిట్స్ అందజేయాలి. జూనియర్ కళాశాలలకు అదనపు సిబ్బంది, నిధులు కేటాయించాలి. యుఆర్ఎస్‌లలో 9-10 తరగతులు ప్రారంభించాలి. స్వంత భవనాలు నిర్మించాలి. మహిళా ఉద్యోగులకు 180 రోజులు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి. విద్యార్థులకనుగుణంగా వంట మనుషుల సంఖ్యను పెంచి పని గంటలు తగ్గించాలి. కెజిబివిలకు ఇంటర్నెట్ చార్జీలు మంజూరు చేయాలి. యుఆర్ఎస్‌లో పనిచేస్తున్న సిఆర్‌టి హిందీ, పిఇటిలకు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. కెజిబివిలలో పనిచేస్తున్న అన్ని రకాల పోస్టుల జాబ్ చార్టు అప్‌డేట్ చేసి విధుల నిర్వహణ సమయాలపై స్పష్టత ఇవ్వాలి. ఎంతో కాలంగా సమస్యలను ఎదుర్కొంటున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) వారి పక్షాన నిలబడి పోరాడుతుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 20న స్టేట్ ప్రాజెక్టు డిపార్టుమెంట్ కార్యాలయ ముట్టడిని నిర్వహించనుంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘ నాయకులు కోరుతున్నారు.

# సాదా బైనామాల సాగదీత ఇంకెన్నాళ్ళు

మొదటి పేజీ తరువాయి

రైతుల నుండి స్వీకరించిన సాదా బైనామల దరఖాస్తులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో నిత్యం అనేక మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం 2016లో సాదాబైనామాలకు శ్రీకారం చుట్టింది. దీనితో అనేక మంది లబ్దిదారులకు ఉపశమనం కలిగించినప్పటికి రెండో దఫా 2020లో మరో మారు సాదాబైనామాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అక్టోబర్ 23,2020లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టింది. ఈ ప్రక్రియ సాదాబైనామాల దరఖాస్తులను ఎలా పరిష్కరించుకోవాలో స్పష్టత ఇవ్వకపోవడంతో అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సాదా బైనామల దరఖాస్తులు మీ సేవా కేంద్రాల ద్వారా చేసుకున్నప్పటికి సదరు భూములు దర్జాగా ధరణి పోర్టల్ ద్వారా ఇతరులకు అమ్ముకుంటున్న అడ్డుకట్ట వేసే అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద రైతులను అక్కున చేర్చుకోవడానికి రైతుల నుండి సాదాబైనామాల రూపంలో సేకరించిన దరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయాల్లోనే కాగితం కట్టలుగానే నేటికి ములుగుతున్నాయి. ఇదిలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.1,23,864 దరఖాస్తులను మీ సేవా కేంద్రాల ద్వారా స్వీకరించారు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.15వేల 993 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో అత్యధికంగా అడ్డగూడూరు మండలంలో 2440 దరఖాస్తులు నమోదు అయ్యాయి. అదే గుండాల మండలంలో 1718 మంది రైతులు సాదా బైనామాలో నవంబర్ 10లోపు దరఖాస్తులు చేసుకున్నారు. ఏండ్లు గడిచిపోతున్న సాదాబైనామాలపై ప్రభుత్వం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడంతో క్షేత్రస్థాయి అధికారులు సందిగ్దంలో పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

# ఆటో బోల్తా

మొదటి పేజీ తరువాయి

బోల్తా పడింది. ఈ ఆటోలో ఉన్న కొట్టాలగడ్డతండాకు చెందిన జటావత్ గాసియా 60సం, అజ్మాపురం గ్రామానికి చెందిన మంగిలిపల్లి మంగమ్మ 55సం, అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు, ఆటోలో ఆరుగురు ప్రయాణీకులు ఉండగా మరో నలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి, మృతి చెందిన గాస్య పడమటి తండా వద్ద కిరాణం షాపు నిర్వహిస్తుండగా మంగమ్మ భర్త గత ఏదు సంవత్సరాల క్రితమే మృతి చెందాడు, ఈఆటో వ్యక్తి మితిమిరిన వేగంతో పాటు అజాగ్రత్త నడపడంతో అదుపుతప్పి ఐదు పల్టీలు కొట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగినట్లు భావిస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ శ్రీనివాస్ ఎస్ఐ ర ంజిత్‌రెడ్డి పరిశీలించారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్! రంజిత్‌రెడ్డి తెలిపారు.





## బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి లక్ష్యాలను నెరవేర్చాలి

-కలెక్టర్ పమేలా సత్పతి



భువనగిరి, ప్రభాతవార్త : బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ .. గత మార్చి మాసం వరకు రూ.1,269.60కోట్లు వ్యవసాయ పంట ఋణాలను అందచేయడం జరిగిందని, దీనిలోనే వ్యవసాయ దీర్ఘకాలిక ఋణాలను 1243.31 కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి 2512.91 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట రుణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్రస్థాయిలో శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సూక్ష్మ ఋణాల సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 401.25 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 10.40 కోట్లు, గృహ ఋణాలుగా 53.28 కోట్లు అందించడం జరిగిందని, అంతేకాకుండా ప్రాధాన్యత రంగాలకు 37.09 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందజేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. జిల్లాలో 12747 మహిళా సంఘాలకు 495.20 కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, దీనిలో ఇప్పటి వరకు 12747 సంఘాలకు గాను 49520 కోట్లు అందించి 84.48 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే చెల్లించాలని, రెన్యువల్‌లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా 2699 వీధి వ్యాపారులకు 19.36కోట్ల రుణసౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. ప్రజలకు స్వయం సహాయక సంఘాలకు, మెప్మా సంఘాల మహిళలకు డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై, జాగ్రత్తలపై మోసపూరిత వ్యవహారాలకు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎలక్షన్ విధులకు సంబంధించి ఉద్యోగుల వివరాలను అందించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. నాబార్డు ద్వారా రాబోయే 2023 -2024 సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఋణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. జిల్లాలో 3707.95 కోట్ల రుణ లక్ష్యంగా నాబార్డ్ నిర్ణయించిందని, దీనిలో వ్యవసాయరంగానికి 2236.56 కోట్లు, సూక్ష్మ ఋణ ప్రణాళికకు 169.01కోట్లు, విద్యారంగానికి రూ.25కోట్లు, గృహ నిర్మాణానికి 116 కోట్లు, ఇతర మౌళిక వసతులకు 21 కోట్లు, సోలార్ ఎనర్జీ సంబంధించి 15 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు అధికారి కే.శ్రీరామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆర్‌బిఐ లీడ్ జిల్లా అధికారి విభవ్ వ్యాస్, నాబార్డ్ డీడీఎం విజయ్‌కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా పశు వైద్య అధికారి డా.కృష్ణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రైతులు సరైన బుద్ధి చెబుతారు - జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూలై 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతుల కష్టాలను తీర్చి వ్యవసాయాన్ని మరింత మెరుగైన ఫలితాలతో చేయడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబిస్తున్న లక్ష్యాలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు రైతులే సరైన బుద్ధి చెబుతారని నల్లగొండ జిల్లా జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసన తెలుపుతూ స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. దేశంలో మరెక్కడాలేని విధంగా



రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని, దానికి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వ్యాఖ్యలు అసత్యాలనే విషయం రాష్ట్రంలోని రైతాంగానికి పూర్తిగా తెలుసని అన్నారు. సమావేశానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండల నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ట్రాక్టర్‌పై వచ్చి తమది రైతు ప్రభుత్వం అని మరోమారు గట్టిగా తెలిపారు. రైతులు ఎన్నికలలో కేసీఆర్‌కు అండగా ఉండి రైతుల కష్టాలు పట్టని వారికి వారి స్థానాన్ని చూపుతారని వారు అన్నారు. ఆంధ్రా పాలకుల నుండి విముక్తి కలిగినా కాంగ్రెస్ నుండి రాష్ట్రానికి ఇంకా విముక్తి కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు 3 గంటల కరెంటు చాలనే కాంగ్రెస్‌ను బొంద పెట్టి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, రైతు సమన్వయ సమితి వ్యవహర్తలు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదు - కోమటిరెడ్డి

## వాటర్ ప్లాంట్‌కు తక్షణ సాయం అందజేత

నార్కట్‌పల్లి, జూలై 18 ప్రభాతవార్త

పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. దాదాపు 200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి ప్లాంటు (ఆర్.ఓ ప్లాంట్) రిపేర్ కావడంతో విద్యార్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి శ్రీనివాస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన తక్షణమే స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తాను స్వయంగా రాలేకపోయినా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య ద్వారా ప్లాంట్ రిపేరు కొరకు కావలసిన రూ.60,000లను పంపగా మంగళవారం ఆయన ప్లాంట్‌ను రిపేర్ చేయించారు. విద్యార్థుల త్రాగునీటి అవసరాలను తీర్చడానికి తక్షణమే ముందుకు వచ్చిన కోమటిరెడ్డికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉపసర్పంచ్



వెల్లెంల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, శిరసనవడ వెంకన్న, పల్లె నరేందర్ రెడ్డి, మోదుగ శేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి(గడ్డం), చిరుమర్తి అశోక్, మేడి గోపాల్, కొంపల్లి సైదులు, బొడిగె స్వామి, బింగి శ్రీను, వెల్లెంల నర్సిరెడ్డి, చిరుమర్తి ఉపేందర్, సోమనబోయిన లక్ష్మణ్, చాడ రాజు రెడ్డి, విశ్వనాధుల గణేష్, సోమనబోయిన మధు, కల్లూరి వినోద్, చామకూరి చంద్రకాంత్, సోమనబోయిన చక్రవర్తి, మేడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లో చేరికలు

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,18జూలై,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధిని చూసి ప్రతిపక్షాల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలం ఎర్రగుంట తండాకు చెందిన 40మంది బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. దేవరకొండ నియోజక వర్గంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కొత్త పాత తేడా లేకుండా అందరిని సమానంగా చేసే పార్టీ ఒక్క బిఆర్ఎస్ పార్టీనే అన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీలో, కెసిఆర్ నాయకత్వంలో అందరూ పని



చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీలో చేరిన కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పేదల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులకు నిరంతరం కరెంటు అందించిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వంగల ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అంజిరెడ్డి, రమావత్ చందు, శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు

# కెటిఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మునగాల, జూలై 18 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కెటిఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు ఉండి విద్యుత్ సంస్థలను రూ. 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతిని బలిపెట్టిన ఘనుడు కెసిఆర్ అని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న కెటిఆర్ రైతులకు ఇంత వరకు రుణమాఫీ చేయలేదని, రైతు నష్టపోయిన పంటకు నష్టపరిహారం లేకుండా చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు సామేల్, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భీమపంగు శంకర్, కాసర్ల వెంకన్న, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలు లేక కష్టాలు

చిట్యాల రూరల్, జూలై 18 ప్రభాతవార్త



చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలోని 12వ వార్డులో గల కమ్యూనిటీ భవనం పరిసరాల్లో ఇటీవల కొత్తగా సీసీ రోడ్డు వేసినప్పటికీ మురుగు కాలువల నిర్మాణం పూర్తి స్థాయిలో చేపట్టలేదు. దీంతో వృధా నీరంతా సీసీ రోడ్డు పక్కన కమ్యూనిటీ భవనం ఎదుట ఖాళీ స్థలంలో అస్తవ్యస్తంగా పారుతోంది. మురుగు కాలువలు లేక ఇళ్ల సమీపంలో మురుగు నీరు వచ్చి చేరుతుంది. పక్కవారు నివాసాలకు వెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు సైతం సెలవు రోజుల్లో ఆడుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున మురుగు దుర్వాసన, దోమల బెడద తీవ్రంగా ఉండడంతో పలువురు అనారోగ్యం బారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు బయటకు వెళ్లేలా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కాలనీవాసులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చిట్యాల రూరల్, జూలై 18 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం అనంతారం గ్రామానికి చెందిన మారగోని బాలరాజు అతని కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో చెరువుగట్టు దర్శనానికి సోమవారం రాత్రి వచ్చారు. మంగళవారం తెల్లవారుజామున తమ స్వగ్రామానికి ఆటోలో బయలుదేరారు. వెలిమినేడు శివారుకు రాగానే విజయవాడ నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారు ఆటోను వెనుక నుండి వేగంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న బాలరాజు భార్య మారగోని శశికళ, ఆమె చెల్లెలు రాజ్యలక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో వారిని వెంటనే చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆసుపత్రికి తరలిస్తుండగా శశికళ(40) మార్గమధ్యంలో మృతి చెందింది. తీవ్ర గాయాలైన రాజ్యలక్ష్మిని చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# రాహుల్ గాంధీపై కెటిఆర్ వ్యాఖ్యలకు నిరసన

అనంతగిరి, జూలై 18 ప్రభాతవార్త



టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాహుల్‌గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కెటిఆర్‌కు దేశం గురించి ఏమి తెలుసని ప్రశ్నించారు. మీకు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడం తెలుసా? ప్రాణాలు ఇవ్వడమంటే అగ్గి పెట్టె మర్చిపోవడం కాదని ఎద్దేవా చేశారు. దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీదన్నారు. దేశ చరిత్రలో ఏక కాలంలో రూ. 70 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైందన్నారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతు పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

# పిట్టంపల్లి భూనిర్వాసితులకే హక్కులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్, జూలై 18 ప్రభాతవార్త

కట్టంగూర్ మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో గల సర్వే సెంటర్ 306,307,308లో గత 70 సంవత్సరాల క్రితం నాటి పట్టేదారులు గడ్డం జగన్మోహన్ రావు, గడ్డం దేవేందర్ రావ్, గడ్డం సురేందర్ రావు గార్ల నుండి నాటి గ్రామస్తులు 2 ఎకరాల భూమిని కొనుగోలు చేసి దాదాపు 40 మంది పక్కా నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని నివాసముంటున్నారని వారికే పూర్తి హక్కులు కల్పించాలని కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జిల్లా కలెక్టర్‌కు అందించిన లేఖలో కోరారు. ఈమేరకు బాధితులు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1990-91 వరకు కూడా పహాణీలో కూడా నివాస గృహాలుగా చూపించడం జరిగింది, కానీ ధరణి పోర్టల్ వచ్చినప్పటి నుండి అప్పటి తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్ అప్పటి పాత పట్టేదారులకు హక్కులు కల్పిస్తూ పాస్ బుక్కులు ఇవ్వడం జరిగిందని, దాని తదనంతరం అట్టి పట్టేదారులు ఆలిదాస్ సైదులు మరియు ఇతరులకు విక్రయించుకోవడంతో వారు ఇండ్లపైకి వచ్చి ఖాళీ చేయమని, లేకుంటే ఇండ్లు కూలగొడతామని చెప్పి బెదిరిస్తున్నారన్నారు. కావున పై విషయాన్ని పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, ప్రస్తుతం నివాసము ఉంటున్నటువంటి వారికి రక్షణ కల్పిస్తూ, అదేవిధముగా వారు నివాసము ఉంటున్న ఇండ్లు మరియు భూములకు పూర్తి హక్కులు వారికే కల్పించే విధముగా చర్య తీసుకోగలరని కోరారు.

# ఉద్యమ నేతల కృషితోనే పార్టీ అభివృద్ధి

*కోదాడ రూరల్, జూలై 18 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో మహిళా ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు కనీస గౌరవం దక్కడం లేదని బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి యెర్నేని బాబులు అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే చందర్ రావు నివాసంలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి జగదీష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో నాటి ఉద్యమ కాలంలో 80 వేలకు పైగా సభ్యత్వాలు చేసి తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కోదాడ నియోజక వర్గంలో ఉద్యమకారులకు కనీస గౌరవం దక్కడం లేదని, మహిళా ప్రజా ప్రతినిధులను వివిధ కార్యక్రమాల్లో అవమాన పరిచే రీతిలో వ్యవహరిస్తున్నారని, ఈ నియోజక వర్గంలో పార్టీ కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటీసిలు, ఎంపిపిలు, పార్టీని వివిధ కేడర్‌లలో ఉన్న నాయకులు అందరి కృషితోనే



విజయం సాధించామని గెలుపొందిన తరువాత గర్వంతో స్థానిక ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలు, నాయకులపై కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టడం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో సిట్టింగ్‌కు టిక్కెట్ ఇవ్వవద్దని నియోజకకవర్గంలో ప్రజాప్రతినిధులపై జరుగుతున్న పరిస్థితులను ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వివరించినట్లు తెలిపారు. నడిగూడెం జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మాదిగలకు, మహిళలకు కనీస మర్యాద లభించడం లేదని, ఇష్టారీతిగా వ్యవహరించడంపై మన స్థాపానికి గురవుతున్నామని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని నాయకులందరూ ఉమ్మడి నిర్ణయంతో కెసిఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజక వర్గంలోని పార్టీ నాయ కులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి గులాబి జెండా ఎగుం వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి, చిలుకూరు, మోతె జడ్పీటీసిలు కొణతం ఉమ శ్రీనివాస్, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, పందిళ్లపల్లి పుల్లారావు, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, బేతవోలు ఎంపిటిసిలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదిబాబు, నడిగూడెం వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మద్ది పద్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు, రాయపూడి వెంకట్జ నారాయణ, కొక్కు లక్ష్మీనారాయణ, కమతం వెంక టయ్య, దండా వీరభద్రం, కాసాని మల్లయ్య, గుండు విజయరామారావు, చలిగంటి లక్ష్మణ్, అనంతుల మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, జూలై 18 ప్రభాతవార్త*

ఆగస్టు నెల రెండవ వారంలో హైద్రాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి తూరుగంటి అంజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఎంఎస్ కళాశాల ఆవరణలో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకుంటేనే మాదిగ, ఉపకులాలల్లో ఉన్న 59 కులాలు అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయే క్రమంలో గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్నో వీరోచితమైన పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. వర్గీకరణ ఉద్యమం తుది దశకు చేరుకుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి వర్గీకరణ సాధించుకునేందుకు ఆగస్టులో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంత ం చేయాలన్నారు. ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ జిల్లా విస్తృత స్థాయి మహాసభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపూరి రాజు అధ్యక్షతన జరిగిన



సమావేశంలో నాయకులు వడ్డేపల్లి కోటేష్, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, మిట్టగణుపుల మోష, మల్లెపంగు సూరి, పోలంపల్లి నరేష్, ఏపూరి సత్యరాజు, ఇటికల రమేష్, నాగిల్ల బ్రహ్మం, కలకొండ రామ్ కుమార్, పిడమర్తి మధు, కాంపాటి గోపి, పందిటి నవీన్, కొత్తపల్లి అంజయ్య, సిద్దెల శ్రీను, కొండపల్లి సైదులు, జాను, అశోక్ పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర బృందం

*అనంతగిరి, జూలై 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రాష్ట్ర నోడల్ అధికారి శ్రీహరి పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రా ష్ట్ర వ్యాప్తంగా మహిళల గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళల నుండి మంచి స్పందన వస్తున్నట్లు, గతంలో ఉన్న పరీక్షలతో పాటుగా ఇప్పుడు 137 రకాల పరీక్షలు అ ందుబాటులోకి వచ్చినట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన సిబ్బందిని అభినందించారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నా



లేకున్నా ప్రతి ఒక్కరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్లు రాగమౌనిక, హరినాధ్, హత్యానాయక్, శ్రీశైలం, యాదగిరి, కళాశావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ, రమ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పిడి ముట్టడిని విజయవంతం చేయాలి

*నడిగూడెం, జూలై 18 ప్రభాతవార్త*

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 20న జరతలపెట్టిన స్టేట్ ప్రాజెక్టు డిపార్టుమెంట్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి తొడేటి బాబు అన్నారు. స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయంలో మంగళవారం కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వారి సర్వీస్ క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్‌పిడి ముట్టడికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శ్రీధర్, వెంకటరెడ్డి, రామదాసు, సుబ్రహ్మణ్యం, విజయ, జానీబేగం తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, జూలై 18 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజ నేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు మిట్టపల్లి నరేష్ ధర్మపత్ని నీరజ, కుమారులు ఉజ్వల్ కేతన్, రామ్, సత్యం, ధర్మపత్ని గోపమ్మ, అశోక్, వెన్నెల, ఆకాంక్ష, వర్షిత్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, జూలై 18 ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక కెజిబివి పాఠశాలను మంగళ వారం సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వారికి కావాల్సిన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో లింగారెడ్డి, ఎపివో నగేష్, స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షంలో గ్రామపంచాయితీ కార్మికుల ధర్నా

*నడిగూడెం, జూలై 18 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరింది. మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం వర్షంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేసేందుకు కోదాడ వెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న మాట్లాడుతూ 13 రోజులు అయినా ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. సమ్మె నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు నాగరాజు, నాగభూషణం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జూలై 18:** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను అనుముల మండల ఎంపీ డీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దివ్యాం గులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి జగదీశ్వర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ అగ్రోస్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రావుల చినబిక్షం,



అనుముల మండల వైస్ ఎంపీపీ అరుణ సత్య నారాయణరెడ్డి, మున్సిపాల్ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, వెనిగండలన పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, తిరుమలగిరి ఎంపీపీ అంగోతు భగవాన్ నాయక్, జెడ్‌పీటీసీ సూర్య భాష్య నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు, ముస్లీం మైనార్టీ జిల్లా నాయకులు అంజాద్‌ఖాన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన లాలునాయక్

**చింతపల్లి,18జులై,(ప్రభాతవార్త):**



చింతపల్లి మండలం రోటిగడ్డ తండా గ్రామంలో గత 7సంవత్సరాలనుండి పక్షవాతంతో బాధపడుతున్న నేనావత్ అశోక్‌ని స్థానిక కార్యకర్తల అభ్యర్థన మేరకు చింతపల్లి మండల బిజెపి నేతలు పరామర్శించి , వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ నెలరోజులపాటు మెడిసిన్స్ అంద జేశారు. అశోక్ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు దావా శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు శ్రీనివాస్, కాసోజు బ్రహ్మాచారి, గిరిశెట్టి అనిత, రాజేష్, సాగర్, ముడిగా వెంకటయ్య, బాల్ జంగయ్య, సతీష్ నాయక్; సుమన్ నాయక్ శేషు, బూతు అధ్యక్షులు వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జూలై 18:** హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ నాయకులు, కార్య కర్తలతో కలిసి కేక్‌ను కట్ చేసి జగదీశ్వర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ అగ్రోస్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంక టేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, చెరుపల్లి ముత్యాలు, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ప్రసాద్‌నాయక్, ఎంఎంటీసీ వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్,



ఎన్నమల్ల సత్యం, మెండే సైదులు, నాగరాజు, దోరేపల్లి వెంకన్న, బందిలి పెద్దసైదులు, పంగ లక్ష్మణ్, జింకల హరిప్రసాద్, తిరుమల్, శ్రీను, సైదులు, రామలింగయ్య, జానకిరాములు, నాగరాజు, సైదాచారి, గార్లపాటి ఎల్లయ్య, అఖిల్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రాసీయ సాంకేతికతను వినియోగించుకోవాలి

**...మర్ల చంద్రారెడ్డి**

**త్రిపురారం18జులై,(ప్రభాతవార్త):**



మూస పద్దతి వ్యవసాయ విధానాలను విడనాడి అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని అధిక పల సాయం పొందాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి 95వ వ్యవస్థాపక దినోత్సవం ముగింపు సమావేశంలో భాగంగా మంగళవారం మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డితో కలిసి రైతులకు అందిస్తున్న శిక్షణ,అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్స హించి ,చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేలా చూడాలన్నారు. ప్రస్తుత వాతావరన పరిస్థితిల్లో ఆలస్యంగా వచ్చే వరి వంగడాలపై రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ ప్రదర్శనను తిలకించారు. ఈ క్యాక్రమంలో కెవికె కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి ప్రిన్సిపాల్ స్వర్ణలతా దేవి, శాస్త్రేతలు డాక్టర్ ఎస్ .లింగయ్య, చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి, సాయికిరణ్, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**చందంపేట,18జులై,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి రైతు వ్యతిరేక పార్టీనే అని బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవర కొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.రైతులకు ఉచిత కరెంటుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు చందంపేట మండల కేంద్రంలోని రైతువేదికలవద్ద మంగళ వారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన రైతులతో కలిసి పాల్గొని మాట్లాడుతూ రైతులకు 24గంటల కరెంటు




ఇవ్వడం, వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతు బంధు అందిస్తున్నారని, సాగునీటి ద్వారా రైతులు 3పంటలు పండిస్తున్నారన్నారు. రైతులకు ఉచితంగా 24గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం అన్నారు. 24గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలో ,3గంటలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంధకారమే అన్నారు. రాష్ట్రం అదోగతి పాలవుతుందని అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మాను కోవాలన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల అధ్య క్షులు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి , రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గోసుల అనంతగిరి, కేతావత్ శంకర్‌నాయక్, లోక్య నాయక్, బొల్లు రమాకృష్ణ, కొండల్ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన వారికి ఫౌండేషన్ చేయూత

**-బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పెద్దవూర, జూలై 18 (ప్రభాతవార్త):**



మండలంలోని పర్వేదుల గ్రామంలో 7మంది నిరుపేద కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఆయన గ్రామాల్లోని వారి ఇంటికి వెళ్లి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముందుందు కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు దండా మనోహర్‌రెడ్డి, పమ్మిజనార్ధన్‌రెడ్డి, జ్యోతిరామకృష్ణనాయక్, ప్రభావతిసంజీవరెడ్డి, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, బాలునాయక్, బాణావత్ శ్రీనునాయక్, శివానందరెడ్డి, ప్రసాద్, కోటేష్, రమేష్‌చారి, లింగస్వామి, శ్రీనాథ్, ముస్తాఫా, వెంకన్న, గంగయ్య, కరీం, భవాని రెస్టారెంట్ సైదాచారి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు ఉసురు తీసేందుకు కాంగ్రెస్ కుట్ర

**...ఎమ్మెల్యే భగత్‌కుమార్**

**త్రిపురారం18జులై,(ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వారి కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందని ,అందులో భాగంగానే రైతులకు ఉచితంగా 24గంటలు నాణ్యమైన విద్యుత్ అంది స్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఉచిత విద్యుత్‌పై అబాండాలు మోపుతున్నారని నాగా ర్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంతో పాటు నీలాయిగూడెం, దుగ్గేపల్లి పెద్ద దేవులపల్లి రైతు వేదికల వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ ఉచిత కరెంటు పై కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే సబ్ స్టేషన్ వారిగా విద్యుత్ వినియోగంపై చర్చకు సిద్ధమా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేవలం రాత్రిపూట మాత్రమే రైతులకు కరెంటు




సరఫరా చేశారని , దీంతో రైతులు పలు ప్రమాదాలకు గురయ్యేవారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో దీర్ఘకాలంగా మంత్రిగా, ఎమ్మెల్యేగా ,వివిద పదవులు అనుభవించిన జానారెడ్డిఉచిత కరెంటుపై తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. రైతులు,ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఉచిత కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ మద్దతు ఇవ్వాలని, 3గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అంతకు ముందు నీలాయిగూడెం రైతువేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, సత్యపాల్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, రాంచంద్రయ్య, కామర్ల జానయ్య, పామోజు వెంకటాచారి, అనంతరెడ్డి, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్ నాయక్, కలగాని శ్రవణ్, హనుమంతు నాయక్, ఎంపిటిసి అంబటి రాము, మడుపు వెంకటేశ్వర్లు, మాడ ధనలక్ష్మి, రవినాయక్, ఆర్.వెంకటేశ్వర్లు, కపఎంపి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజు యాదవ్, ఎస్‌కె ఖాసీం, నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, ఇండ్ల నాగరాజు, బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, రవినాయక్, నగేష్, చంద్ర మోహన్, తదితరులు ఉన్నారు.

# లింగ బస్వేశ్వర స్వామి ఆలయంలో ఎంపిపి సుధాకర్‌గౌడ్ ప్రత్యేక పూజలు

*బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల పరిషత్ అధ్యక్షులు యర్కల సుధాకర్‌గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని లింగ బస్వేశ్వర స్వామి ఆలయం లో ఎంపిపి సుధాకర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. కొండమడుగు మెట్టు వద్ద గల శ్రీ మంగళ్ల మైసమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం భువనగిరి మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్‌ల ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచులు బొర్ర సంతోష రమేష్, అరిగె సుదర్శన్, తలబోయిన గణేష్ యాదవ్, కడెం లతా రాజేష్‌బాబు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరు కంటి బాలచందర్, నాయకులు పంజాల సతీస్‌గౌడ్, సంకూరి నాగరాజు, ఆల్వ మోహన్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, కోట్ల పెంటేష్, రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, వాకిటి సత్యనారాయణరెడ్డి, దేశం



శ్రీకాంత్, బండమీది జ్యోతి శ్రీరామ్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, గౌడ సంఘం చైర్మన్ బండమీది జంగయ్య, దేవస్థాన చైర్మన్ దేశం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, కనకబోయిన రాజ మల్లేశం, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, దూసరి మహేష్, చిన్నగ్ల అశోక్, పెంటబోయిన వేణు, శివగల్ల నరేష్, పాండు, అంజయ్య, జంగయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ హాట్రిక్ విజయం కాయం

## : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, జూలై 18 ప్రభాతవార్త*

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ హాట్రిక్ విజయం సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన పలువురు యువకులు బుడ్డ మల్లికార్జున్ ఆద్వర్యంలో 20 మంది యువకులు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన సందర్శించి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ఆలె నాగరాజు, దండ అరుణ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ



మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, వర్కాల రవి, బీమిడి రాంరెడ్డి, ఊడుగు రమేష్, మున్నా, మత్స్యసాగర్, మలిగె శివ, సంతోషకుమార్, సురేష్, ఆపరబోయిన నవీన్, గాదె నవీన్ తదితరులున్నారు.

# నల్లగొండ వార్త

## ఘనంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

*గుర్రంపోడ్,జులై 18, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల కేంద్రంలో బుసిరెడ్డి ఫౌండేషన్ అధినేత బుసిరెడ్డి పాడురంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘంనగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి పాల్గొని బుసిరెడ్డి పాండురంగారెడ్డితో కలిసి కేక్‌కట్ చేశారు. జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఎంసి కోటిరెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి జెడ్పిటిసి గాలి రవికుమార్, మాన్యం రాష్ట్ర నాయకులు మన్యం రంజిత్‌యాదవ్, ఎంపిపి భగవాన్ నాయక్, సర్పంచ్ సయ్యద్మియా, ఉపసర్పంచ్ పగ్గిళ్ళ లాలయ్య, భాస్కర్ మదర్‌షా, లింగారెడ్డి, రామలింగం, విజయ్ ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బలుగూరు నగేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కిరణ్, మేరీ, యాదగిరి, రావుల సైదులు, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో విరివిగా మొక్కలు నాటాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 18 ప్రభాతవార్త*



హరితహారంలో ఇంటింటికి విరివిగా మొక్కలు నాటాలని ఎంపిడిఓ రాములు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం హరితహారంలోపై గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటింటికి ఆరేసి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ నర్సింహారావు, ఎపిఓ ప్రశాంతి, ఈసి లహరి, కార్యదర్శులు, ఫీల ్డ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హరితాహారం మొక్కలు నాటాలి

*పెద్దవూర, జూలై 18 ప్రభాతవార్త:*



మండలంలో అన్ని గ్రామాల్లో హరితాహారం మొక్కలు నాటాలని అడిషనల్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాలిందిని అన్నారు. మంగళవారం మండల ఉపాధి పనులు ఎంసిసి, మండల ప్రజాపరిషత్ పెద్దవూర హాజరై పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు కమ్యూనిటీ సోఫిట్స్ నిర్మాణం, అడిట్ పనులను త్వరితగతిన రికార్డులు సిద్ధం చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఉపాధి కూలీలు వారి డబ్బులకు ఏ అకౌంట్‌కు పడుతుందో తెలియజడం లేదని తెలియజేయగా స్వయంగా పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా వారి బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు పడిన విషయం కూలీలకు వివరాలు అందజేసినారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, దీన్‌దయాల్ ఎంపిఓ వెంకటేశ్వర్లు, ఈసి కొండల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శిశువు మృతితో ఆస్పత్రి ముందు ధర్నా

*నాగార్జునసాగర్, జులై 18, ప్రభాతవార్త:*



వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే శిశువు మృతి చెందిందని బంధువులు ఆసుపత్రి ముందు ధర్నా చేసిన సంఘటన మంగళవారం నాగార్జునసాగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పైలాన్ కాలనీకి చెందిన టిఆర్ఎస్ నాయకురాలు మంద శాంత కుమార్తె వింధ్య గర్భిణీ కావడంతో ప్రసవం కోసం శనివారం నాగార్జున సాగర్‌లోని ప్రభుత్వ కమలా నెహ్రూ ఆసుపత్రి తీసుకురాగా ఆస్పత్రిలో చికిత్స అందించారు. ప్రసవం సమయంలో సాధారణ ప్రసవం కొరకు ప్రయత్నం చేయగా ప్రయత్నం ఫలించకపోవడంతో నల్లగొండకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ శస్త్ర చికిత్స ద్వారా ప్రసవం చేశారు. శిశువు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మంగళవారం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద చనిపోయిన శిశువుతో బంధువులు ఆందోళన నిర్వహించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే మృతి చెందినట్లు ఆరోపించారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసిన వేదాస్ శ్రీధర్

*కేతేపల్లి, జులై 18, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు మౌళిక వసతులను పరిశీలించి స్కూల్‌లోని మరుగుదొడ్లను రెండు రోజుల్లో బాగు చేయించి నీటి సమస్యలను తీరుస్తామని తెలియజేసి అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సైదులు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజు గౌడ్, వార్డు మెంబర్ శంకర్, వార్డు మెంబర్ రమేష్, నెమ్మికంటి శ్రీను, విక్రమ్, లక్ష్మణ్, జానయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ

*చౌటుప్పల్, జూలై 18 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత జీవాల పంపిణీలో భాగాంగా చౌటుప్పల్‌లోని మల్లికార్జున గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో పెంపకం దారులకు 12 యూనిట్ల జీవాలను మంగళవారం జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా ఆద్వర్యంలో కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్‌కుమార్, ఆలె నాగరాజుల సమక్షంలో పంపిణీ చేశారు. జీవాల పంపిణీకి సహకరించిన ఎమ్మెల్యే కూసు కుంట్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం బాలరాజు, ఆవుల ఏసు, నల్ల పర్వతాలు, మార్గం నర్సింహా, నల్ల జంగయ్య, బాలరాజు, బాతుక పెంటయ్య, ముక్కెర పక్కీరు, జాల అంజయ్య, కేసాని యాదమ్మ, నల్ల పారిజాత, నల్ల శంకర్ తదితరులున్నారు.



# నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చిట్యాల, జూలై 18 (ప్రభాతవార్త)**

నాయిబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షుడు అంశాల శ్రవణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం బిఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. స్వాతంత్రం వచ్చి ఏళ్ల గడుస్తున్నా ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా నేటికీ నాయిబ్రాహ్మణుల బ్రతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాయిబ్రాహ్మణులకు షెడ్యూల్ కులాలకు వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలని, 50 ఏళ్లకు నాయిబ్రాహ్మణులకు వృద్ధాప్య ఫించన్ ఇవ్వాలని, నాయిబ్రాహ్మణ బంధు ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మునుగోటి లింగయ్య, చికిలంమెట్ల సైదులు, కోశాధికారి జంపాల వెంకన్న, మండల కార్యదర్శి ఇడికుడ రాజు, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి అమరోజు శ్రీరాములు, గోవర్ధన్, మధుసూదన్, మదన్, వెంకన్న, చికిలం



మెట్ల సత్తయ్య, శేఖర్, పాపయ్య, యాదయ్య, వావిళ్ల యాదయ్య, రాస మల్లయ్య, సత్యం, లింగస్వామి, గడిగల శేఖర్, వేముల రమేష్, యాదగిరి, సత్తయ్య, తిరుమలదాసు శేఖర్, రవి, పెద్దులు, మారయ్య, సురేష్, వేముల యాదగిరి, వేముల మత్స్యగిరి, అమరోజు మహాలింగం పాల్గొన్నారు.

# పలువురి నివాళులు

**చిట్యాల, జూలై 18 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీలోని 7వ వార్డుకు చెందిన పాల గోపాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. గోపాల్ కుటుంబ సభ్యులను పలు పార్టీ నాయకులు పరామర్శించి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గోపాల్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు జిట్టా బొందయ్య, సిలివేరి శేఖర్, మెండే సైదులు, నాగరాజు



తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ గోపాల్ మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కందాటి రమేష్‌రెడ్డి, పోకలంల బోడ శ్రీనివాస్, జనపాల నరేష్, జిట్టా భిక్షం, స్వామి తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్ జడల పూలమ్మ గోపాల్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఎస్‌పి మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, ఉపాధ్యక్షుడు పావురాల నరసింహ, మునుగోటి సత్తయ్యలు బాలగోపాల్‌కు ఘన నివాళు లర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ గోపాల్ మృతి పట్ల నివాళులు అర్పించారు.

# దేవరకొండ ఖిల్లాపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### ....బాలునాయక్

**చింతపల్లి,18జూలై,(ప్రభాతవార్త):**

రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని,దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురబోతుందని మాజీ ఎమ్మెల్యే, పిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం కురంపల్లి గ్రామానికి చెందిన 200కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీనుండి మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ, దాంతో పాటు మహిళలకు 500లకే గ్యాస్ సిలిండర్ వృద్ధులకు ఇంట్లో ఇద్దరికీ 4వేల చొప్పున పెన్షన్,అలాగే విద్యార్థులకు,నిరుద్యోగులకు అండగా ఉంటామని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మిమ్మల్ని కాపాడుకునే బాలునాయక్ ఉన్నాడనే సంగతి గుర్తు చేసుకోవాలని, రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురబోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ,పిఏసిఎస్ చైర్మన్ నరసింహారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, డిసిసి కార్యదర్శి వెంకటయ్య గౌడ్, ఎంపిపి భవాని కుమార్, జెడ్పీటీసి ఫ్లోర్ లీడర్ ఏవి రెడ్డి, సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్ ,మాధవరెడ్డి, పిఏసి చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్



ఎంపిపి యదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌యాదవ్, దొంతినేని వెంకటేశ్వర్‌రావు,అంగిరేకుల గోవర్ధన్, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు నర్సిరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిపి రవినాయక్; మాజీ జెడ్పిటిసి హరినాయక్, రవిశంకర్ రెడ్డి, గడ్డం జంగయ్య, శేఖర్‌గౌడ్, పురుషోత్తం రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, శ్రీనివాస్, నరసింహ, జితేందర్‌రెడ్డి, అంబటి శివ, ఇమ్రాన్, రాజు, కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు నేనావత్ కుమార్‌నాయక్, మని, ప్రశాంత్, సోషల్‌మీడియా నియోజక వర్గం అధ్యక్షులు నర్ర బాలు, చింతపల్లి కోఆర్డినేటర్, అష్రఫ్, తదితరులు ఉన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న వడ్త్య దేవేందర్ నాయక్

**చందంపేట,18జూలై,(ప్రభాతవార్త):**

నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన గజ్జల వెంకటేష్ గత కొన్ని నెలలుగా కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న విషయం వడ్త్య దేవేందర్ నాయక్ తెలుసుకుని మానవత్వ హృదయంతో స్పందించి వెంకటేష్ తల్లి దండ్రులను పరామర్శించారు. వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని వారిలో మనోధైర్యాన్ని నింపారు. గ్రామ పెద్దలు బైరెడ్డి కొండల్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ షేక్ పాషాలతో విచారించి వెంకటేష్‌కు కావల్సిన వైద్యం గురించి చర్చించారు.అనంతరం దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,ఎంపిపి జాను యాదవ్,రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్యలతో కలిసి వైద్యపరీక్షల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోనేటి రాములు, సైదులు, పంబాల రమేష్, దేవేందరన్న యువసైనికులు నారామోని మహేష్, దోటి అనిల్, షేక్ షకీల్ ,టోని యాదవ్, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**నకిరేకల్, జూలై 18 (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను నకిరేకల్‌లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్ లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేశారు. అనంతరం బాణా సంచాపేల్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస గౌడ్, జెడ్పీటిసి మాధ ధనలక్ష్మీనగేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పొగాకు దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి : నల్లగొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**



పొగాకుతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. నల్లగొండ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో పొగాకు నియంత్రణపై మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరు ఎవరి ఆరోగ్యం వాళ్ళే కాపాడు కోవాలన్నారు. పొగాకు విషయంలో స్వీయ నియంత్రణ పాటించా లన్నారు. వైద్య, పోలీస్ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేసి పొగాకు వాడకాన్ని నియంత్రించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలను పొగాకు రహితంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టిందని, ఈ మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలని డీఈవోను ఆదేశించారు. ఫుడ్ డ్రగ్స్ డిపార్ట్‌మెంట్ పొగాకు విషయంలో కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ, పట్టణాలలోని ప్రధాన కూడల్లలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కె.పి.కే.ఆర్.కే ప్రసాదరావు, జిల్లా వైద్యాధికారి డా.కొండల్‌రావు, డీఈవో బిక్షపతి ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## లహరి మృతి పట్ల ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంతాపం

**నిడమనూరు, జూలై 18 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని తుమ్మడం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి యడవెల్లి రంగశాయిరెడ్డి కోడలు లహరి మృతి పట్ల నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ సీఎల్పీ, మాజీ ఎమ్మెల్యే కుందూరు జానారెడ్డిలు సంతాపం తెలిపారు. మంగళవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా ఎంపి లహరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. వారి వెంట నాయకులు కొండా శ్రీనివాసరెడ్డి, శివ మారయ్య, విశ్వనాథుల రమేష్, దయాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, అంకతి సత్యం, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు బిఆర్ఎస్ రేసులో నారబోయిన రవి..!

**మ ర్రిగూడ, జూలై 18 ప్రభాతవార్త :** నారబోయిన రవి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత. ఆయన పనితీరు, సేవా గుణం, పార్టీకి కంకణబద్ధుడైన తీరు ఆయనకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కేలా చేస్తున్నాయి. ఉప ఎన్నికల్లో టిక్కెట్ చేజిక్కించుకున్న మునుగోడుపై మళ్లీ బిఆర్ఎస్ ఫోకస్ చేసింది. ఈ సారి కారు సీటును పదిలం చేసుకునేందుకు గెలుపు గుర్రాన్నే బరిలో నిలిపేందుకు అధిష్టానం సిద్ధమైంది. ఇందులో బాగంగా క్లీన్ ఇమేజ్ ఉన్న నేతగా గుర్తింపు తెచ్చుకున్న నారబోయిన రవి ముదిరాజ్‌కు టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ మొగ్గు చూపుతుంది. సర్వేలు సైతం రవి విజయాన్ని చూపుతుండడంతో ఆయనకే టిక్కెట్ కన్‌ఫామ్ చేసినట్లు తెలుస్తుంది.



సిట్టింగ్ మార్పు ఖాయం

గెలుపు గుర్రంగా బీసీ బిడ్డ రవి

కలిసి రానున్న సామాజిక వర్గం

క్లీన్ ఇమేజ్ ఉన్న నేతగా గుర్తింపు

నిజమే అంటున్న సర్వేలు

సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఆశీస్సులు

**పార్టీ పెద్దల ఫోకస్...**

అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుంది. ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని తహతహలాడుతుంది. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం గెలుపు గుర్రాలకే టిక్కెట్ ఇవ్వాలని నిర ్ణయించింది. ప్రస్తుత ఎమ్మెల్యేకు ప్రజల్లో భారీ వ్యతిరేకత ఉంది. పార్టీ కేడర్‌ను కలుపుకుపోవడంతో విఫలమవుతున్నారనే విషయం ప్రగతి భవన్‌కు చేరింది. ఈ నేపథ్యంలో క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడిని బరిలో దించేందుకు సిద్దమైంది.



**బీసీకే ఛాన్స్...**

మునుగోడు నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్నాయి. అందులోనూ ముదిరాజ్‌ల ఓట్లు గెలుపును నిర్దేశించే స్థాయిలో ఉన్నాయి. మంత్రి కెటిఆర్ చూపు, మంత్రి జగదీష్‌రెడ్డి ఆశీర్వాదం, అండదండలు ఉన్న నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్‌కు టికెట్ దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. నారబోయిన రవి ఇప్పటికే నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అధిష్టానం మెప్పు పొందాడు.

**ఉప ఎన్నికల్లో కీలకంగా...**

మునుగోడు ఉప ఎన్నికల్లో నారబోయిన రవి కీలకంగా పనిచేశారు. ఉప ఎన్నికల్లోనే ఎమ్మెల్యే టిక్కెట్ వస్తుందని అనుకున్నా అనివార్య కారణాలతో మరో వ్యక్తికి కేటాయించినా అధిష్టానం మాటకు కంకణబద్ధుడై ప్రచారంలో, ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేయడంలో సాటిలేని నేతగా నిలిచాడు. మంత్రి జగదీష్‌రెడ్డి సూచనలతో బిజెపికి ముచ్చెమటలు పట్టించాడు.

**టిక్కెట్ ఇస్తే గెలుపే...**

రానున్న సాధారణ ఎన్నికల్లో మునుగోడు నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు, గెలిచేందుకు నారబోయిన రవికి అవకాశాలు ఉన్నాయి. ఎప్పుడూ పదవులు కావాలని అడిగే నేత కాదు. అయితే ఆయన పనితీరు, పార్టీ కార్యక్రమాల నిర ్వహణ, సేవా గుణం ఇలా అనేక అంశాలు ఆయనను అధిష్టానం దృష్టిలో పడేలా చేశాయి. అంతే కాదు మునుగోడు టిక్కెట్ ఆయన చెంతకు వచ్చేలా చేశాయి.

**సర్వేలు అదే చెబుతున్నాయి...**

మునుగోడులో అధికార పార్టీ నిర్వహించిన సర్వేలు నారబోయిన రవి వైపు చూపిస్తున్నాయి. ఇన్నాళ్లు రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న నియోజకవర్గం ఇప్పుడు బిసి నాయకత్వాన్ని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో పార్టీ సైతం సిట్టింగ్ మార్పునకు సిద్దమైంది. ఇప ్పటికే బిఆర్ఎస్ అధినేత, సీఎం కెసిఆర్ నిర్వహించిన సర్వేల్లో గెలుపు గుర్రంగా రవి పేరే వచ్చినట్లు తెలిసింది. అంతే కాకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండడంతో మంత్రి కెటిఆర్ దృష్టిలో ఉండే ఉన్నారు. దీనికి తోడు మంత్రి జగదీష్‌రెడ్డి అండ ఉండనే ఉంది. ఈ నేపథ్యంలో మునుగోడు టిక్కెట్ రవికి దక్కడమే కాదు విజయం సైతం దాసోహం కానుంది.



# కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

## రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



**కోదాడ రూరల్, జూలై 18 ప్రభాతవార్త :** వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలు అంటున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని రైతులకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని అల్వాలపురం రైతు వేదికలో జరిగిన రైతు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి రైతు వ్యతిరేక పార్టీ అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనాదక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. కృష్ణా, గోదావరి బేసిన్ నుండి సాగు నీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారు. మూడు పంటలకు ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలో కేవలం మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో ఆలోచన చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి మళ్లీ అధికారం ఇస్తే రాష్ట్రం అంధకారమయమవుతుందన్నారు. బోర్లు, బావుల మోటార్ల వద్ద రైతులు పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యవసాయ రంగంపై అవగాహన లేదని. వాళ్లు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలు అవుతుందన్నారు. అన్ని రంగాలపై సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తి ఒక్క కెసిఆర్ మాత్రమేనని, కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. ప్రజా ఆమోదయోగ్యమైన పాలన తెలంగాణలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, దొడ్డా సురేష్‌బాబు, అనంతు సైదయ్య, ఏలూరి వెంకటేశ్వరరావు, వేనేపల్లి వెంకటయ్య, ఈదుల కృష్ణయ్య, సొసైటీ చైర్మన్లు కొండా సైదయ్య, ఆవుల రామారావు, నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రమేష్, భాషం సైదులు, అల్సకాని జనార్ధన్, రామ్‌రెడ్డి, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, పుట్టా రమేష్, గోసుల రాజేష్, కొండపల్లి వెంకటరెడ్డి, శీలం సైదులు, తొగరు రమేష్, కస్తూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలలో ఎవరికి వారే..

## - నల్లగొండ బిఆర్ఎస్‌లో ఆగనిపోరు





**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీలో నెలకొన ్న వర్గపోరుకు వేదికయ్యాయి. ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పోటీగా బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న పార్టీ నాయకులు, టికెట్ ఆశావాహులు మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను పోటా పోటీగా నిర్వహించడం విశేషం. నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మంత్రి జగదీష్‌రెడ్డిని ఆహ్వానించి జిల్లా కేంద్రంలోని లక్ష్మిగార్డెన్‌లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇదే సమయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి పట్టణంలోని పెద్ద బండ ఎఫ్‌సిఐ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మంత్రి జగదీష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యమకారులను శాలువాలతో సన్మానించారు. మరో నేత పిల్లి రామరాజుకూడా తన నివాసం వద్ద మంత్రి జన్మదిన వేడుకలను జరుపుకొని ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాణసంచాలు కాల్చారు.

# రైతులకు రేవంత్‌రెడ్డి భే షరతుగా క్షమాపణలు చెప్పాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల



**సంస్థాన్‌నారాయణపురం, జూలై 18 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలోని రైతు వేధిక వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ తదితర అంశాలపై సమీక్షించారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతులకు భే షరతుగా క్షమాపణలు చెప్పాలని సమావేశంలో రైతులు ఏకగ్రీవంగా తీర్మాణించారు. రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి జన ్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, సర్పంచు శ్రీహరి, గ్రామాల సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, చిలువేరు భిక్షం, సర్పంచులు, ఎంపిటిసిలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆటోవార్..!

## - ఆశావాహుల ప్రచార జోష్..!!





**నల్లగొండటౌన్ జూలై 18 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో పార్టీ టికెట్లు ఆశిస్తున్న ఆశావహులు ప్రజలలో తమ గ్రాఫ్ పెంచుకునేందుకు అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలకుండా పోటీ పడుతున్నారు. తమ ప్రచారం అన్ని వర్గాల ప్రజలలోకి వెళ్లాలన్న ఆశతో ఆశావహులు చేస్తున్న ప్రయత్నాలు ఆకర్షణీయంగా ఉండటంతో మిగతావారు కూడా అదే దారిలో సాగుతున్నారు. నల్లగొండ సెగె ్మంట్ బిజెపి టికెట్ ఆశిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మార్పు కోసం వినూత్నంగా ఆటో లకు ఫ్లెక్సీ పోస్టర్లతో ప్రచారం చేపట్టారు. తానేమీ తక్కువ అన్నట్లుగా మహిళ కోటాలో టికెట్ ఆశిస్తున్న పార్టీ రా ష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవి సైతం అదే రీతిలో ఆటోలకుతన ప్రచార ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సుపరిపాలన కోసం బిజెపి..మార్పు కోసం మహిళకు అవకాశం నినాదంతో రూపొందించిన ఆటో పోస్టర్లతో శ్రీదేవి ప్రచారం చేపట్టారు. దీంతో కమలం పార్టీలో మార్పు కోసం పేరుతో ఇద్దరు ఆశావహుల మధ్య సాగుతున్న ప్రచార వార్ ఆ పార్టీ ప్రచారానికి బాగానే పనికి వస్తుంది అంటూ పార్టీ కేడర్ సంబరపడుతున్నారు. ఇదే నియోజకవర్గంకు చెందిన మరో యువనేత నాగం వర్షిత్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా నిత్యం ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎక్కడ ఖాళీ ఉంచకుండా సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వాల్ రైటింగ్‌లతో గోడలను ముంచెత్తగా..ఆ పార్టీ ఆశావహులు పిల్లి రామరాజు, చాడ కిషన్‌రెడ్డిలుసైతం తమప్రచార పోస్టర్లు, వాల్ రైటింగ్‌లతో తగ్గేదేలే అన్నట్లుగా ప్రచారాన్ని వేడెక్కించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆయా పార్టీల ఆశావాహులు, నాయకులు మధ్య సాగుతున్న ప్రచార వార్ ముమ్ముందు ఇంకా ఎంత ముందరనుందో చర్చ నియోజకవర్గ వాసుల్లో





# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జూలై 18 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓ లకు ప్రత్యేక తర్ఫీదు అందించాలని

**బి.ఎల్.ఓ ల పాత్ర కీలకం**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ యస్. వెంకట్రావ్**

**సూర్యాపేట,జులై 18, ప్రభాతవార్త :** జిల్లాలో బి.ఎల్.ఓ లు ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ లోని ఎన్నికల విది విధానాలపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ తో నియోజక వర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ లకు ఒక్క రోజు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావుతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ జాబితా తయారీలో బి.ఎల్.ఓ ల పాత్ర కీలకమైనదని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉన్న 1168 మంది బి.ఎల్.ఓ లకు ఈ నెల 19 నుండి 25 వరకు ఓటర్ జాబితా తయారి , మార్పులు, చేర్పులు అలాగే మరణించిన వారు, వలస వెళ్లిన వారి ఓట్లను పరిశీలించి తుది సమాచారం అందించుటలో కీలక పాత్ర పోషించే విదంగా శిక్షణా తరగతులు చేపట్టాలని సూచించారు. ఆయా నియోజక వర్గంలో ఎన్నికల సందర్భంగా చేపట్టే కార్యక్రమాల్లో వివిధ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు. 80 సంవత్సరాలు దాటిన ఓటర్ యొక్క వివరాలను తప్పక సేకరించాలని ఆదేశించారు. ఫోటో ఎలెక్ట్రోల్ వచ్చిన తర్వాత ఎలాంటి పొరపాటు జరగకుండా ఎన్నిక ప్రక్రియ సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, ఎలక్ట్రోల్ సక్రమంగా నిర్వహించడం వలన గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఓటు శాతం ఎక్కువగా పెరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఇఅఎ ఎన్నో మార్పులు చేసిందని తదనుగునంగా ఎన్నికల నియమ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఎన్నికలు సులువుగా నిర్వహించేందుకు ఓటర్ లిస్ట్ , పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ పర్సన్స్‌ల్ధ లు, వివిప్యాట్స్ అలాగే ఇతర సామగ్రి పై పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి నియోజక వర్గంలో గల మండలాల వారీగా బి.ఎల్.ఓ లకు ప్రత్యేక తర్ఫీదు అందించాలని మాస్టర్ ట్రైనర్స్ లను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ టి. సాయా గౌడ్, ఆర్. ఆమిన్ సింగ్, ఎన్నికల సిబ్బంది, ఏ.ఎల్.ఎం.టి లు తదితరులు పాల్గొన్నారు.




# పనిభారం ఎక్కువ, వేతనం తక్కువ

## గిరిజన మినీ గురుకుల ఉపాద్యాయుల ఆవేధన



**త్రిపురారం,18జులై,ప్రభాతవార్త:** ఉన్నత విద్యార్హతలతో సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే గౌరవప్రదమైన ఉపాద్యాయులుగా పనిచేస్తున్న తమకు పనిభారం ఎక్కువైనా తక్కువ వేతనంతో పని చేస్తున్నామని ఎస్టీ మినీ గురుకుల పాఠశాల ఉపాద్యాయులు ఆవేధన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మి మాట్లాడుతూ 24ఏళ్లుగా చాలీచాలని వేతనంతో తాము విధులు నిర్వహిస్నప్పటికీ ,రెండేళ్లుగా పిఆర్‌సి కోసం ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖలోని చిన్నపాటి ఉద్యోగులకు సైతం పిఆర్‌సి అమలు చేసిన ప్రభుత్వం తమ పట్ల వివక్ష చూపడం శోచనీయం అన్నారు. ఆమె వెంట యుటిఎఫ్ సభ్యులు విజయలక్ష్మి , ఉపాద్యాయులు సక్రి, కమలాదేవి,సరోజ,సైదమ్మ, శ్వేత, కళ్యాణితోపాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మోడి మళ్ళీ వస్తే దేశం నాశనమే

విదేశీ పర్యటనలు.. విమానాల కొనుగోలుపైనే శ్రద్ధ

ధరల పెరుగుదల... ప్రజల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వాలు

దేశంలో మోడీ ప్రగతి తప్ప ప్రజల ప్రగతి లేదు

నిరుద్యోగం పెరిగి కరువైన ఉపాధి

ఉపాధి హామీని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర

రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు కోసం పోరాటాలు

నాగార్జునసాగర్‌లో ప్రారంభమైన వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు






**నాగార్జునసాగర్,జులై 18, ప్రభాతవార్త:** దేశ ప్రధాని మోడికి విదేశీ పర్యటనలు విమానాల కొనుగోలు తప్ప దేశ ప్రజల కష్టాలు ధరలు పెరుగుదలను పట్టించుకోవడం లేదని మోడీని మళ్ళీ గెలిపిస్తే దేశం నిర్వీర్యమవుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా అధ్యక్షులు విజయ్ రాఘవన్ అన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో రెండు రోజుల పాటు జరిగే ఆ సంఘం జాతీయ కమిటి సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. విజయ విహార్‌లో జరిగే ఈ సమావేశాలకు ముందుగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించి సమావేశాలను ప్రారంభించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంట రంగారెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ వరదలు మరోపక్క ధరలు పెరుగుదలకు దేశ ప్రజలు అల్లాడుతున్నారని కానీ మోడీ మాత్రం విదేశీ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. విమానాలను కొనుగోలు పై పెట్టిన శ్రద్ద ప్రజల కష్టాలపై మోడీ పెట్టడం లేదని ఆరోపించారు. 9 ఏళ్ళ పాలనలో మోడీ ప్రగతి తప్ప ప్రజల ప్రగతి కనిపించడం లేదని ఎద్దేవ చేశారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం అనేక రేట్లు పెరిగిందని ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు అల్లాడుతున్నారని వాపోయారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు పోరాటాలను సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలపై కార్యచరణ రూపొందించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతన్న ఉపాధి కూలీలు కార్మికులను సమీకరించి భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రాల వారిగా సమీక్ష నిర్వహించారు. ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి ఎంపి శివదాసన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, కున్‌రెడ్డి నాగిరెడ్డి, బొజ్జ వెంకులు తదితరులు పాల్గొన్నారు.



# -బ్లడ్ క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండాలి

## -డాక్టర్ గణేష్ ఎస్‌జైషెత్వార్



**మిర్యాలగూడ క్రైం, జూలై 18 ప్రభాతవార్త**

బోన్‌మ్యార్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చిక్సితతో బ్లడ్‌క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చునని యశోద హాస్పిటల్ మెమటో అంకాలజిస్ట్, బిఎంటి ఫిజీషియన్ డాక్టర్ గణేష్ ఎస్‌జైషెత్వార్ అన్నారు. బ్లడ్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానికంగా బ్లడ్ క్యాన్సర్ సర్వైవర్స్ మీట్ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ ఏడాదిని బ్లడ్ క్యానర్స్‌డే థీమ్‌గా సరుపుకుంటున్నామన్నారు. బ్లడ్ క్యాన్సర్ భారిపడిన వారు కూడా సంపూర్ణ అరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం ఉందన్నారు. రక్త క్యాన్సర్ రక్తం, ఎముకలలోని మజ్జా వ్యవస్థను ప్రభావితం చేస్తుందన్నారు. లక్షల్లో 5గురికి ఈ వ్యాధి సంక్రమిస్తున్నట్లు సర్వేల ద్వారా తెలుస్తోందని చెప్పారు. బ్లడ్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేసుకునే అవకాశం ఉందన్నారు. గతంలో బోన్ మ్యారో చికిత్సను డోనర్ పూర్తి సరిపోలిన స్టెమ్‌సెల్ అవసరపడేదన్నారు. ప్రస్తుతం నూతన టెక్నాలజీతో సగం సరిపోలినప్పటికీ చికిత్స చేయవచ్చునన్నారు. ఎంతో మంది బ్లడ్ క్యాన్సర్ రోగులకు బిటిఎం వరంగా మారిందన్నారు. నల్లగొండ జిల్లాలో 7ఏళ్ల వయస్సున్న బేబి అనిత బిఎంటి ద్వారా సంపూర్ణ అరోగ్యవంతురాలైందన్నారు. బ్లడ్ క్యాన్సర్‌పై అందరు అవగాహన పెంపొందించుకొని అరోగ్యాన్ని, జీవితాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్, బోన్‌మ్మారో చికిత్సతో అరోగ్యవంతులైన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని..పట్టణంలో ర్యాలీ

**మిర్యాలగూడ రూరల్, జూలై 18 ప్రభాతవార్త**



అరకొర వేతనాలతో ఉన్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అర్హతల ప్రకారం ఉద్యోగన్నతి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలని గ్రామపంచాయతీ కార్మికులు కోరారు. ఈ మేరకు సిఐటియూ, ఎఐటియుసి, టిజిపికెబియు, ఐఎఫ్‌టియుల సంయుక్త అధ్వర్యంలో మా న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన ర్యాలీ ఎమ్మెల్యే కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, పిఆర్సీలో ప్రకటించిన విధంగా కనీస వేతనాన్ని అమలు చేయడంతో పాటు, అర్హులైన వారందరినీ క్రమబద్ధీకరిచాలని ప్రత్యేక గ్రాండ్ ద్వారానే వేతనాలను అందించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి పెండింగ్ వేతనాలతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బంటు వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్‌రెడ్డి, వడ్డెబోయిన శ్రీనివాస్, మచ్చా సైదులు, చిలుక వెంకన్నయాదవ్, రమేష్‌నాయక్, నూకపంగ కాశయ్య, రాంమూర్తి, గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య, సైదులు,బుచ్చయ్య, వీరస్వామి, సైదయ్య, ధైద నాగయ్య, శివ, అనూక్, నాగయ్య, లక్ష్మయ్య, సైదమ్మ, ధైద వెంకటయ్య, నీరుడు రామయ్య, వి.సైదులు, కోటయ్య, శ్రీను, సరస్వతి,శివ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన హరితహారం పనులు చేపట్టాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ రూరల్, జూలై 18 ప్రభాతవార్త**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు దృష్ట్యా అన్ని గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం మండల సమావేశమందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ గ్రామాల్లో సామూహిక ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతతో చేపట్టడంతో పాటు మల్టీపర్పస్ వర్కర్లు సమ్మె చేస్తున్నందున ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ హితం కొరకు పచ్చదనానికి మొక్కల్ని నాటి, వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టడంతో పాటు, భూగర్భజలాల, పారిశుద్ధ్య పరిరక్షణకు సామూహిక ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, టిఎలు రాజేశ్వరి, సౌజన్య, పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పోషయ్య, ఫీరోజ్ పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు దుర్మార్గం

## మండల అధ్యక్షుడు దరవత్ వీరన్న నాయక్,

**చివ్వేంల,జులై 18, ప్రభాతవార్త:**



జగిత్యాలలో మంత్రి కేటీఆర్ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేటీఆర్ రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం సూర్యాపేట రహదారిపై కేసీఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసి వారు మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగా నిలిచిన పార్టీ అని ఉచిత విద్యుత్ రుణమాఫీ లాంటి ఎన్నో పథకాలు పెట్టి రైతులకు మేలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇస్తే ఆమె కాళ్లు పట్టుకొని పార్టీని విలీనం చేస్తామని చెప్పిన కేసీఆర్ ప్రస్తుతం తన కుమారుడితో రాహుల్ గాంధీ పైనే అర్థరహిత వ్ వ్యాఖ్యలు చేయించడం దారుణం అన్నారు.. కేటీఆర్ అహంకారానికి త్వరలోనే ప్రజలు స్పష్టమైన తీర్పిస్తారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని మాయమాటలతో పూర్తిగా నష్టపరిచి తిరిగి రైతుల మేలు కోసం తిరిగి మళ్లీ మాయమాటలు చెప్తూ పబ్బం కడుక్కోవడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నార.. ప్రజల సొమ్మును అధికార దుర్వినియోగం చేస్తున్నా ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెబుతారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధరావత్ రాములు, నాయకులు గుద్దేటి వెంకన్న, మోహన్ నాయక్, లాలూ నాయక్ బొడుపుల హరి కృష్ణ,కోడి రెక్కల కొండలు, వెంకట్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ప్లకార్డులతో బిఆర్ఎస్ నిరసన:ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**మిర్యాలగూడ రూరల్, జూలై 18 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మంగళవారం మిర్యాలగూడ మండలంలోని తుంగపహాడ్, ఉట్లపల్లి రైతు వేదికల్లో సమావేశం ఏర్పాటు చేసి మూడు పంటల బిఆర్ఎస్–మూడు గంటల కాంగ్రెస్ విధానం అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ మూడు పంటలకు నీరిచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా..వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ కావాలా ప్రజలు తేల్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మట్టపల్లి సైదులుయాదవ్,చిట్టిబాబునాయక్, తిరుపతమ్మ, బిక్షంగౌడ్, ఏడుకొండలు, అదిరెడ్డి, యాదగిరి తదితులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మార్గదర్శకులుగా మారాలి ..

**హుజూర్‌నగర్ జూలై 18 ప్రభాతవార్త**




రాష్ట్రంలో నూతన రాజకీయ సమాజ నిర్మాణంలో సిపిఐ నాయకులు మార్గదర్శకులుగా మారాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీలలో సిపిఐ సూర్యాపేట జిల్లా సమితి రాజకీయ శిక్షణ తరగతులు హుజూర్‌నగర్‌లోని శ్రీలక్ష్మినరసింహ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో మార్క్సిజ ం ప్రాధాన్యత, ఆర్థిక సంక్షోభంలో భారతదేశం, కేంద్రంలో అమలవుతున్న హిందుత్వ ఎజెండా, ప్రస్తుత రాజకీ య పరిస్థితులు, మన కర్తవ్యం అనే అంశాలపై వక్తలు ప్రసంగిస్తారన్నారు. ఈనెల 20వ తేది సాయంత్రం 4గం.లకు కామ్రేడ్ కెవి.రాజు స్మారక స్థూపాన్ని మఠంపల్లిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కా మ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఆవిష్కరిస్తారన్నారు. రాజకీయ శిక్షణ తరగతులకు నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కామ్రేడ్ కెవి.రాజు సా ్మరక స్థూప ఆవిష్కరణలో రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో నాయకులు పాలొ ్గనాలని కోరారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార ్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు , జడ వెంకన్న, గుండెబోయిన వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్, పొనుగుపాటి వాసుదేవరావు, రవీందర్‌రెడ్డి, మామిడి నర్సయ్య, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులుాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

పెన్‌పహాడ్, జూలై 18 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇంచార్జి, డిఎస్పీ పరికే నాగభూషణం సూచనలతో స్థానిక ఎస్ఐ వెంకన్న సహకారంతో మంగళవారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, మహిళలు, పిల్లల భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత, రక్షణ, 100 డయల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆట పాటల ద్వారా విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, జిల్లా షీ టీమ్స్ హెడ్‌కానిస్టేబుల్ జాఫర్, కెజిబివి ఎస్‌వో ఆసియా, పోలీస్ స్టేషన్ సిబ్బంది



శ్రీనివాస్, సైదులు, లింగయ్య, బ్లూకోర్టు సిబ్బంది, భరోసా సెంటర్ నుండి మౌనిక, కిరణ్మయి, పోలీస్ కళా బృందం ఇంచార్జి ఎల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్, జూలై 18 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ దోసపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన మంత్రి పుట్టిన రోజు వేడుకలకు జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్యతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత నిరంతరం ప్రజాసేవకే పరితపించే మంత్రి జగదీష్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు ఆయన అనేక జరుపుకోవాలని, అదే విధంగా రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించి మరలా మంత్రి పదవి చేపట్టి జిల్లాను అభివృద్ధిపథంలో నడిపి ంచాలని కోరారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో మంత్రి పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, యూత్ అధ్యక్షుడు అనంతుల




శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ దొంగరి సుధాకర్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకన్న, కొండేటి రజిని సుధాకర్, పరెడ్డి సీతారాంరెడ్డి, దారావత్ శాలిభాయి, దీరావత్ రేషల్ నాగేందర్, ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి, నాయకులు మామిడి అంజయ్య, తూముల ఇంద్రసేనరావు, పొదిల నాగార్జున, ఊరుకొండ రాధాకృష్ణ, శ్రీనివాసరెడ్డి, కేశిరెడ్డి కోటిరెడ్డి, రణపంగ సైదులు, రణపంగ నర్సయ్య, జగన్, ప్రభాకరరెడ్డి, రాము, విద్యాసాగర్, రణపంగ దుర్గయ్య, గుండు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌వోలు ఎన్నికల నియమనిబంధనలుపై అవగాహన కలిగి ఉండాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో బూత్ లెవల్ అధికారులు ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల విధి విధానాలపై నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఒక్క రోజు శిక్షణ తరగతుల్లో ఆయన అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ జాబితా తయారీలో బిఎల్‌వోల పాత్ర కీలకమైందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉన్న 1168 మంది బిఎల్‌వోలకు ఈ నెల 19 నుండి 25 వరకు ఓటర్ జాబితా తయారీ, మార్పులు, చేర్పులు అదే విధంగా మరణించిన వారు, వలస వెళ్లిన వారి ఓట్లను పరిశీలించి తుది సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషించే విధంగా శిక్షణ తరగతులు చేపట్టాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల సందర్భంగా చేపట్టే కార్యక్రమాల్లో వివిధ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు. 80 సంవత్సరాలు దాటిన ఓటర్ యొక్క వివరాలను తప్పక సేకరించాలని, ఫోటో ఎలక్ట్రోరల్ వచ్చిన తరువాత ఎలాంటి పొరపాటు జరగకుండా ఎన్నిక ప్రక్రియ సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని




తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఓటు శాతం ఎక్కువగా పెరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఈసీఐ ఎన్నో మార్పులు చేసిందని తదనుగుణంగా ఎన్నికల నియమ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఎన్నికలు సులువుగా నిర్వహించేందుకు ఓటర్ లిస్టు, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ పర్సన్స్, ఈవీఎంలు, వివిప్యాట్స్ ఇతర సామాగ్రిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి నియోజకవర్గంలో గత మండలాల వారీగా ప్రత్యేక తర్ఫీదు అందించాలని మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు సాయాగౌడ్, ఆర్. అమీన్‌సింగ్, ఎన్నికల సిబ్బంది, ఎఎల్ఎంటిలు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

శాంతిభద్రతల పరిరక్షణలో, విధి నిర్వహణలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించగా ఆయన మాట్లాడారు. కేసుల రికార్డులు, పోలీస్ పని విభాగాలు పరిశీలించారు. కేసులు పెండింగ్‌లో లేకుండా ప్రణాళికతో పనిచేయాలన్నారు. అధికారులు క్రమశిక్షణతో విధులను నిర్వర్తిస్తూ నైపుణ్యంతో దర్యాప్తు కొనసాగించాలన్నారు. కీలకమైన కేసుల్లో సాక్ష్యుల వాంగ్మూలాన్ని వీడియో రికార్డు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేరస్తులకు శిక్ష పడాలంటే దర్యాప్తు అధికారులు ఖచ్చితమైన సాక్ష్యాధారాలు అందజేయాలన్నారు. విధుల నిర్వహణలో అధికారులు సవాళ్లను స్వీకరిస్తూ ఒత్తిళ్లను అధిగమిస్తూ విధులను నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా ఈ నెల 24న ముఖ్యమంత్రి కెసిఆర్ సూర్యాపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున అందుకు సంబంధించి ప్రాంతాలను, సభా స్థలిని ఎస్పీ సందర్శించారు. సీఎం పర్యటనలో పోలీస్ బందోబస్తు, విధి విధానాలు, సిబ్బంది కేటాయింపు, ట్రాఫిక్ నియంత్రణ, సమాచార సేకరణ, వివిఐపిల అనుమతి, పోలీస్ కాన్వాయ్ తదితర అంశాలను ఎస్పీ అధికారులకు వివరించారు. అన్ని శాఖలతో కలిసి పనిచేయాలని సూచించారు. డిఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి, శ్రీనివాస్, సిఐలు అశోక్, రాజశేఖర్, శివశంకర్, రామలింగారెడ్డి, మురారి, రాము, రామకృష్ణారెడ్డి, రాఘవులు, రాజేష్, నాగార్జున, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఎస్ఐలు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## వికాస్ ఫార్మసీ కాలేజీలో మొక్కలు నాటిన మంత్రితనయుడు

సూర్యాపేట,జూలై 03, ప్రభాతవార్త:



విద్యార్థి దశలో పర్యావరణంపై అమిత ఆసక్తికనబరుస్తున్న ఫార్మసీ విద్యార్థులకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాష్ట్రవిద్యుత్ శాఖామాత్యులు జగదీష్ రెడ్డి కుమారుడు గుంటకండ్ల వేమన్ రెడ్డిఅన్నారు. మంగళవారం మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా స్థానికవికాస్.కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఆవరణలో కదంబం, కొబ్బరిమొక్కలను ఆయన నాటి విద్యార్థి విద్యార్థుల మద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా వేమన్‌రెడ్డి తో సహా మంత్రి కార్యదర్శి డి.ఎన్వి శర్మ, సుధాబ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్, రాష్ట్ర ఫార్మసీ కళాశాలల సంఘ అధ్యక్షులుడాక్టర్ కె. రామదాస్ చెట్లను నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆడెపురమేష్, పరిపాలనాధికారి దేవులపల్లి వినయ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజు,డాక్టర్ కిషోర్, డాక్టర్ నీలమ్మ, సంధ్య, వాసవీదత్త, పెంద్ర వెంకన్న, శాంతి,శ్రీనివాసరావు, నటేష్, నవీన్, ఫరీన్, ప్రియతమ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## బజారయ్య మృతి పట్ల సంకినేని సంతాపం

పెన్‌పహాడ్, జూలై 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాల సైదులు మామ దొంగరి భిక్షమయ్య(బజారయ్య) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆయన మృతి పట్ల బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పోకల రాములు, ఆర్తి సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఉన్నారు.

## పండుగలా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్, జూలై 18 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని చీదెళ్ల పిఎసిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగలా నిర్వహించారు. పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత కొద్ది రోజుల క్రితం నిర్వహించిన గ్రామ స్థాయి జీజేఆర్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ షేక్ రఫీ, ఎంపిటిసి ఊరుకొండ జానకమ్మ రాధాకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వగ్గు గోపి, డైరెక్టర్ గూడపూరి రవి, ఒగ్గు వీరయ్య, వినోద్, రెహమాన్, రంగినేని రాజేష్, బంటు కృష్ణ, సుభాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ తరగతులు

## -కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి ప్రభాతవార్త:

బూత్ లెవల్ ఆఫీసర్లకు 6, 7, 8 ఫారములపై, బిఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేటులో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు నర్సింహ్మారెడ్డి, హరినాధరెడ్డి కలిసి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు బూత్ లెవల్ ఆఫీసర్స్(బిఎల్ఓలు) నిర్వహించవాల్సిన విధులపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం శిక్షన పొందే అంసెబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు మండల కేంద్రాలలో బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ అందిస్తారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శిక్షణ పొందే అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ మండల కేంద్రాలలో బూత్ లెవల్ ఆఫీసర్లకు 6, 7, 8 ఫారములపై, చునావ్ పాఠశాల, స్వీప్ కార్యక్రమాలు, బిఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందేలా, వంద శాతం ఓటరు నమోదు చేసేలా శిక్షణ అందించాలని తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్స్ విధులు చాలా ముఖ్యమైనవని, ఓటరు నమోదులో క్రాస్ చెక్ చేసుకోవాలని తెలిపారు. గతంలో ఉన్న గరుడ యాప్‌ను బిఎల్ఓ యాప్‌గా మార్చడం జరిగిందని, ప్రతి ఒక్క బూత్ లెవల్ అధికారి యాప్‌పై స్పష్టమైన అవగాహన పొందాలని, ఇంటింటి సర్వేలో ఫారమ్ 6,7,8లలో కొత్త ఓటర్లు, తొలగింపులు, సవరణలు, నియోజకవర్గ మార్పులపై పరిశీలించి ఓటరు



వివరాలు యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని, ఇంటి నెంబర్లు సరిగా వేయాలని, బూత్ లెవల్ ఆఫీసర్స్ నేషనల్ ఓటర్ సర్వీసు పోర్టల్ వివరాలను కూడా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. బిఎల్ఓ రిజిష్టర్ సరిగా నిర్వహించాలని, 1 నుండి 9 వరకు ఉండే స్టేట్మెంట్లు సరిగా పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించి నమోదు చేయాలని, దివ్యాంగ ఓటర్లకు, వృద్ధులకు ర్యాంపులు ఉండేలా చూడాలని, 80 ఏళ్లు పైబడిన వారు, సదరన్ సర్టిఫికెట్ కలిగిన దివ్యాంగులకు వారి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగంపై అవగాహన పొందాలని, రెండవ విడత ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమాన్ని పకడ్బందీగా రూపొందించాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఉత్తమ పోలీస్ స్టేషన్ ఎంపీక కోసం ఢిల్లీ అధికారి సందర్శన

రాజాపేట ప్రభాతవార్త:

జాతీయ స్థాయి ఉత్తమ పోలీస్ స్టేషన్ ఎంపికలో భాగంగా మంగళవారం రాజాపేట పోలీస్ స్టేషన్‌ను ఢిల్లీకి చెందిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారి సి.రజనీకర్ సందర్శించారు. సెంట్రల్ లెవెల్ బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపికలో భాగంగా జిల్లాలో రాజాపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు ఐదు గంటల పాటు ఉదయం 10 నుండి సాయంత్రం 3 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో అన్ని విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను పూర్తిస్థాయిలో వెరిఫై చేసి ఆన్లైన్ విధానం ఉపయోగిస్తున్న తీరును ఆయన పరిశీలించి సంతృప్తి చెందారు. ప్రజలతో ఉన్న సత్సంబంధాలు, క్రైమ్ వివరాలు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిసరాల మెయింటెనెన్స్, గ్రీనరీ ఇతర అన్ని అంశాలపై ఢిల్లీ అధికారి రజినీకాంత్ పూర్తిగా పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. తనిఖీ చేసిన పూర్తి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బందిని



ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట పోలీస్ స్టేషన్ వివరాలు పరిస్థితిలను మండలంలోని స్థితిగతులను ప్రజలతో పోలీసులు మెలుగుతున్న తీరును యాదగిరిగుట్ట ఏసీపీ కోట్ల నరసింహారెడ్డ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. మొదటగా ఢిల్లీ అధికారి రజినీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన ఎస్ఐ సుధాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి కోట్ల నరసింహారెడ్డి, యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు డబుల్‌రోడ్డుకు నిధులు మంజూరు -గొంగిడి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండల కేంద్రం నుండి శివాలయం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.1.9కోట్లు మంజూరైనట్లు డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ ఉపాధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని తప్రాయిపల్లి నుండి మోదుబారి గూడెం, ఉప్పలపహాడ్ వరకు రోడ్డు నిర్మాణానికి 5.30కోట్లు త్వరలో మంజూరు కానున్నట్లు వివరించారు. ఆలేరునియోజకవర్గంలో నాబార్డ్ నిధులతో వాగులపై నిర్మించిన చెక్ డ్యాముల ద్వారా 8 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. మండలంలో 19 గ్రామపంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే ద్వారా నిధులు మంజూరైనట్లు వివరించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు పలు విధాలుగా రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. బున్యాదిగాని కాలువ కోసం బస్వాపురం నుండి గోదావరి జలాలను రైతులకు సాగు నీరు అందించనున్నట్లు, ఇటీవల కాలువ మరమ్మత్తులకు ఎమ్మెల్యే సొంత నిధులు రూ.70లక్షలు ఖర్చు చేసినట్లు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న వ్యాఖ్యలకు బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. భువనగిరి ఎంపీ



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి చేసిన అబివృద్ధిని చూపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ రాష్ట్రం కంటే ముందు ఉందని అన్నారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ కోరె భిక్షపతి, యాసా ఇంద్రారెడ్డి, మండల నాయకులు పీ.పూర్ణచందర్‌రాజు, గడ్డం దశరథగౌడ్, పంజాల వెంకటేశంగౌడ్, యాస రంగారెడ్డి, అపసాయిలు, కోరె వెంకన్న, ఎలేందర్, నాది రాజు, సోలిపురం అరుణ, తవిటి లక్ష్మి, ఎం.పర్వతాలు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తనాలు అందించిన చైర్మన్ గాండ్ల నర్సింగరావు

రాజాపేట ప్రభాతవార్త:

మదర్ డైరీ తరపున రాజాపేట పాల సొసైటీ పరిధిలోని రతైలుకు మంగళవారం మొక్కజొన్న విత్తనాలు పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మిల్క్ సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింహారావు, పూస రాజు, దార్ల రాజు, రేగు శ్రీశైలం,



సాధనమైన శంకరయ్య, కోయ రమేష్, కాకర్ల చిన్న సిద్దులు, కుమ్మరి నాగరాజు, కొత్త కనకయ్య, తమ్ముడి శ్రీకాంత్, కాకల్ల భరత్, రేగు అనిల్, కాకల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలో సైతం లెక్కచేయకుండా సమ్మెకు కొనసాగిస్తున్న కార్మికులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు మంగళవారం వర్షంతో సైతం లెక్కచేయకుండా సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహా మాట్లాడుతూ .. కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెకు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎరకల స్వామి, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలంయాదవ్, కోశాధికారి తూటి కృష్ణ, ప్రచార కార్యదర్శి ఋషి శేఖర్, ధానావత్ మల్లేష్, ముఖ్య బాలాజీ రాజు, కార్యవర్గ సభ్యులు పలుగుళ్ళ ప్రశాంత్, భువనేశ్వరి, ప్రభాకర్, పోచమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కిష్టయ్య, ఆశీర్వాద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయి

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పక్కాగా అమలు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం ఆరుగురు ట్రైనీ ఐఎఎస్‌ల బృందం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారిని వారి వారి చాంబర్లలో కలిశారు. ఈ సందర్భంగా వారితో జిల్లా కలెక్టర్ విద్య వైద్యం, మహిళ శిశు సంక్షేమం, స్వయం సహాయక మహిళా సంఘాల పనితీరు, బ్యాంక్ రుణాల వినియోగం, ఉపాధి పనుల అమలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం, చేనేత పట్టు చీరల ఉత్పత్తి, మహిళా ఉత్పత్తులు తదితర అభివృద్ధి సంక్షేమ రంగాలలో జరుగుతున్న పనులను వివరించారు. జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల అమలు పట్ల ఐఎఎస్ శిక్షణ బృందం సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఆరుగురు ఐఎఎస్ ట్రైనీ బృందంలో కొప్పి శెట్టి కిరణ్మయి, శారదా శుక్ల, అమిత్ మాలెకుపటి, వికాస్ మహత్, ఉమాశంకర ప్రసాద్, మయాంక్ సింగ్ ఉన్నారు. వారి వెంట ఎంసిహెచ్‌ఆర్‌డి ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఉన్నారు. అనంతరం బృందం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దర్శనానికి వెళ్లారు.

# విద్యార్థుల భవిష్యత్తు ప్రగతి కోసం విద్యా ప్రణాళికలను తనిఖీ చేస్తాం

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు మండల పాలడుగు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు మంగళవారం విద్యా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, విద్యా కమిటీ చైర్మన్ కొంపెల్లి మంజుల, స్కూల్ బెస్ట్ స్టూడెంట్ అవార్డు స్పాన్సర్ పులగం వెంకటఎడ్డి పాల్గొని పాఠశాల విద్యార్థులు, వారి అవసరాలు, సమస్యలపై క్షుణ్ణం చర్చించి, పాఠశాల అభివృద్ధి కొరకు తక్షణమే తీర్మానాలు ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యుల సలహా మేరకు, ప్రతి నెల చివరలో విద్యార్థుల భవిష్యత్ ప్రగతి కోసం క్రమంగా సందర్శించి బోధించే విద్యా ప్రణాళికలను తనిఖీ చేయడం జరుగుతుందని, పక్కగా ప్రతి సబ్జెక్ట్ పోర్షన్ ప్రకారం 100% కంప్లీట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడిగల మురళీధర్, ఉపాధ్యాయులు నర్సయ్య, జబీన్, అశోక్, లింగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. పోటో:

# మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీఏసీఎస్ చైర్మన్

ఆలేరు, జూలై 18, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మంగళవారం రోజున సూర్యాపేట క్యాంప్ కార్యాలయంలో ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహాస్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు.

# రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

**- బిఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు శ్రీలత, సురేష్‌బాబు**

నేరేడుచర్లటౌన్ జూలై 18 ప్రభాతవార్త

పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుందని అన్న వ్యాఖ్యలకు రైతులకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేబాబులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎక్కడ లేనివిధంగా 24 గంటల ద్యుత్ సరఫరా చేస్తుంటే రేవంత్‌రెడ్డి 3గంటల విద్యుత్ సరిపోతుందని ప్రకటనలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శమన్నారు. రైతుల పక్షపాతి బిఆర్ఎస్ ప్రభుత ్వం అయితే కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీఅని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్ ్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కె.తారక రామారావు ఇచ్చిన పిలుపు మేరకు రైతు వేదికలవద్ద 3గంటల విద్యుతా, మూడు పంటల సాగు డిమాండ్‌తో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 21న చిల్లేపల్లి, జానల్‌దిన్నె, 27న దిర్శించర్ల, కల్లూరు గ్రామాలలోరైతు వేదికలలో సమావేశాలు నిర్వహించి రేవంత్‌రెడ్డి కుట్రలను ఒడగట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరవుతున్నందు రైతులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, గ్రందాలయ చైర్మన్ గుర్రంమార్కండేయ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సోమగాని మురళి, సహకార సంఘం చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్,అనంతు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ సాయి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొణతం ఆదిరెడ్డి, ఇంజమూరి రాములు, గంట సైదులు, ఆకుల జగతయ్య, రూపాని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలందరికీ ఇండ్లస్థలాలు, ఇండ్లు ఇవ్వాలి

**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

నేరేడుచర్లటౌన్ జూలై 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. ఆయన బుధవారం నేరేడుచర్లలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఎంల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నేరేడుచర్లలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో 243, 244 సర్వే.నెం.లలో ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాల కోసం ధర్నా చే స్తు ంటే ఇండ్ల స్థలాలు ఇవ్వకపోగా కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని, నేడు ఇండ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోమని ఆదేశిస్తున్నారని నిరక్షరాస్యులు ఆన్‌లైన్‌లో ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రమని ముఖ్యమ ంత్రి కెసిఆర్ ప్రకటిస్తున్నారని, ఉద్యోగులకు స క్రమంగా జీతాలు అందించలేని పరిస్ ్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ ధర్నాలో సిపిఐ ఎంల్ ప్రజాబంధు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, రాష్ట్ర కమిటి సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎర్ర అఖిల్, నాయకులు వాస పల్లయ ్య, వాస కరుణాకర్, హుస్సేన్, సత్తెమ ్మ, మరియమ్మ, మల్యాంబి తదితరులు పాల్గొన్నారు.



## ఆరు తడి పంటలపై అవగాహన

నేరేడుచర్లటౌన్ జూలై 18 ప్రభాతవార్త

నాగారు ్జనసాగర్ ఆయకట్టు పరిధిలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలని మార్కెట్ కమిటి సర్వసభ్య సమావేశం తీర్మానించినట్లు నేరేడుచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్ తెలిపారు. బుధవారం స్థానిక మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి 2వ సర్వసభ్య సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో తీర్మానించిన అంశాలను వెల్లడించారు. ఆరుతడి పంటల విత ్తనాలను స్థానిక వ్యవసాయ కార్యాలయంలో విక్రయించాలని, నాబార్డ్ నిధులతో 5వేల మెట్రిక్ టన్నుల నిల్వల గోదాం ని ర్మాణానికి నిధులు మంజూరు కాగా పాలకీడులో నిర్మాణం చేపట్టనున్నట్లు, మార్కెట్ కమిటి ఆదాయపెంపు రైతులకు భరోసా కల్పించడం కోసం స్థానికంగా ఉన్న 42 కమీషన్‌దారులు లైసెన్సులు తీసుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు, మార్కెట్ యార్డులో ఆరు దుకాణాల నిర్మాణంతోపాటు విశ్రాంతి భవనం, మంచినీటి బోరు, మరుగుదొ ్డ మరమ్మతులు, చిల్లేపల్లి వద్ద చెక్‌పోస్ట్ పునర్ నిర్మాణానికి సమావేశం తీర్మానించినట్లు పేర్కొనా ్నరు. ఈ సమావేశంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ సోమగాని మురళి, సహకార సంఘం చైర్మన్ ఎర్రడ్ల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఎల్.నాగార్జున, బానోతు బాలు, మహ్మద్ రఫీక్, సిరికొండ పాపయ్య, నూకల రాంరెడ్డి, అందె లక్ష్మినారాయణ, యలంచెరువు జాన్‌రెడ్డి, తుమ్మలూరు సైదిరెడ్డి, షేక్‌సైదులు, గంట జ్యోతి, వజ్రం సత్యనారాయణ, పొలిశెట్ట ి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాన్ని ఖండించండి

తిరుమలగిరి 18 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమం నిర్వహిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడికి దిగడాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య అన్నారు. దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమంలో జరిగిన తోపులాట సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు పాలకుర్తి రాజయ్య, కందుకూరి అంబేద్కర్, జమ్మిలాల్, హాఫీజ్, యుగందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలగిరి సాగర్, జూలై 13, ప్రభాతవార్త

మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మంత్రి జగదీష్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు జటావత్ రమేష్‌నాయక్, సర్పంచ్‌లు బిచ్చానాయక్, స్వామినాయక్, ఎంపీటీసీలు భార్గవి శ్రీనివాసరెడ్డి, స్వాతి, భగ్గునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు రుప్లానాయక్, బిచ్చానాయక్, లక్పతి, దుర్గారావు, సైదులు, చాంద్‌పాషా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ జూలై 18 ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల బుధవారం 19 జూలై, 2023 జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన సంబరాలను పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలివద ్ద కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చై ర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరు లక్ష్మినారాయణ, కౌ న్సిలర్లు షేక్ బాషా, తాళ్లూరి సాయి, పట్టణ ప్రధాన కార ్యదర్శి చిత్తలూరి పెదసైదులు, బిఆర్ఎస్ నాయకులు కొనతం ఆదిరెడ్డి, వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కుంకు శ్రీను, ఇంజమూరిరాములు, ఇంజమూరి మల్లయ ్య, వేమూరి నారాయణ, శాఖమూరి శ్రీకాంత్, పోకబత్తిని రాజేష్, షేక్ ఇస్మియాక్,చింతలచెరువు సైదులు, తుమ్మలూరు సైదిరెడ్డి, గంట సైదులు, నక్క రమాదేవి, కట్ట కళావతి, కైరున్‌బి, వల్లంకొండ హరిబాబు, మారయ ్యగౌడ్, చిట్ట ్యాల శ్రీను, నందిపాటి నర్సింహా, నక్క గిరి, భరత్, ఎస్‌కె.సైదా, కాశీనాథ్,బషీర్, ఇంజమూరి వెంకటేశ్వర్లు, గొల్కొండ వెంకట్, టి.శ్రీకాంత్, పోకబత్తిని శేఖర్, కొమ్మరాజు వెంకట్, రూపాని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**- రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ**

నేరేడుచర్లటౌన్ జూలై 18 ప్రభాతవార్త



రాష్ట్రంలోని 1,72,000ల సిపిఎస్ ఉద్యోగుల సామాజిక భద్రత కోసం ప్రభుత ్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ సీ ్కం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు. ఆయన చేపట్టిన పాత పెన ్షన్ సాధన సంకల్ప రథయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రథయాత్ర ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్‌నుండి ప్రారంభించనున్నట్లు జూలై 31న యాదాద్రిలో ముగుస్తుందన్నారు. ఆగస్ట్ 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగుల ప్రతి కుటుంబానికి సామాజిక పద్ధతి కలిగిన పాత పెన్షన్ కల్పించే వరకు పోరాటం విశ్రమించవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యూసుఫ్, డివిజన్ అధ్యక్షుడు బాలకృష్ణ, నేరేడుచర్ల, పాలకీడు మండలాల నాయకులు చల్ల ప్రభాకర్‌రెడ్డి, దీప్లానాయక్, శేఖర్ ప్రగడ, నాగరాజు, సైదులు, రాంబాబు, వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, కురువెల్ల శ్రీనివాసరావు, పొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ మంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఎంపిటిసి చెరుకు సృజన పరమేష్ చేతి బ్లౌజులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, పులుసు యాదగిరిగౌడ్, దొంగరి శ్రీనివాస్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్,



రమేష్‌గౌడ్, పరమేష్, భిక్షం, తునికి సాయిలు, దుర్గయ్య, యాదగిరి, రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నూతనకల్ 18 ప్రభాతవార్త


జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై కెటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దయా దాక్షిణ్యాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన రాజ్యమేలుతుందని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్హత కెటిఆర్‌కు లేదని అన్నారు. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, చంద్రకళ,



మల్లారెడ్డి, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, గణేష్ యాదవ్, సాగర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు అశోక్, ప్రసాద్, సైదులు యాదవ్, మహేష్, సాయి, భాను తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల మాత్రల పంపిణీపై అవగాహన కార్యక్రమం

నాగారం 18 ప్రభాతవార్త



నులి పురుగుల మాత్రల ప్రతి పిల్లవానికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని నాగారం మండల వైద్యాధికారి చిలుకూరి మణిదీప్ అన్నారు. మంగళవారం నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులి పురుగుల మాత్రల పంపిణీపై ఉపాధ్యాయులకు, ఏఎన్ఎంలకు, అంగనివాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 4844 పిల్లలు ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్‌కిషన్, సూపర్‌వైజర్ వినోద, హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, ల్యాబ్ టెక్నిషీయన్ ప్రవీణ్‌రెడ్డి, ఫార్మసిస్ట్ శోభ, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగనివాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయండి

తిరుమలగిరి 18 ప్రభాతవార్త

బిక్కేరు వాగులో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఇసుక పరిరక్షణ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం ఇసుక పరిరక్షణ యాత్ర భువనగిరి నుండి తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇసుక పోవడం వలన జలాలు ఎండిపోయి రైతుల బోర్లు ఎండిపోతాయని అన్నారు. గ్రామాల్లోని రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఆపండి రైతులను ఆదుకోండని అన్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా అవుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇసుక లారీలను ఎవరు అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు పెడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుల సామేలు, భూపతి వెంకటేశ్వర్లు, చేడే చంద్రయ్య, ననుబాల మల్లయ్య యాదవ్, పులుసు సత్యం, ప్రభాకర్, బందెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం కోరుతూ భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

నూతనకల్ 18 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్మికులు కనీస వేతనం కోరుతూ నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో దుకాణదారుల నుండి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు నకిరేకంటి సాంబయ్య మాట్లాడుతూ తమకు అవసరమైన సరుకులు కొనడానికి కూడా ఆర్థిక ఇబ్బందులు అవుతున్నాయని ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, హరిబాబు, అచ్చిరెడ్డి, చంటిబాబు, ఎల్లయ్య, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని మంగళవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రి బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి మంత్రి సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, నాయకులు సత్యంగౌడ్, జనార్ధన్‌రెడ్డి, దేవగిరి, రమేష్, పరమేష్, అరవింద్, విద్యాసాగర్, వెంకన్న, నర్సిరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

తిరుమలగిరి 18 ప్రభాతవార్త

మండలంలోని వెలిశాల గ్రామంలో గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు గడ్డం కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధిహామీ పని చేసే కూలీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ పుట్టినరోజును పురస్కరించుకోని ఈ నెల 14న ఖమ్మం జిల్లా ప్రాంతంలో గో పూజ కార్యక్రమం చేసి ప్రజలకు భక్తులకు అన్నదానం 15న వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతైన 30 మందికి పండ్లు, బ్రెడ్లు వివిధ అనారోగ్య సమస్యలున్న వారికి న్యూట్రిషన్ కిట్లు అందించామని తెలిపారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారాంపురం వృద్ధాశ్రమంలో వృద్ధులకు మూడు నెలలు సరిపోను నిత్యావసర వస్తువులు ఇచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్, వెలిశాల గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, గోశాల ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జనగాం జిల్లా అధ్యక్షుడు గణేష్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు యాకు, వివిధ మండలాల గోశాల ప్రతినిధులు వెంకన్న, రాములు, సుమన్, రవిందర్, సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జగదీష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తిరుమలగిరి 18 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, జిల్లా నాయకులు దూపటి రవిందర్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, సరిత, ప్రియలత, మున్సిపాల్టీ అధ్యక్షులు తిరుమని యాదగిరి, సంకేపల్లి నరోత్తంరెడ్డి, కుదురుపాక రాములు, భానోత్ యాకుబ్, మహేశ్వరం సందీప్ నేత, బర్ల వెంకన్న, సామ ఆంజనేయులు, షకీల్, ఈశ్వరయ్య, దానయ్య, బాబు, నాని, సుధాకర్, మధు, దయా యాదవ్, వీరయ్య, సత్తయ్య, రాములు, నరేష్, అడ్డబొట్టు చారి, రమేష్, శంకర్, సురేష్, వీరేష్, విఘ్నేష్, కొండయ్య, సంతు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం 18 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని అడివెంల గ్రామంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత ఎంఎల్‌ఎ రవీంద్రకుమార్‌కు లేదు

## డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, జూలై 18 (ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి కార్యవర్గ సభ్యులు పిపిఎస్ ఛైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేవరకొండ ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్ నాయక్ కాంగ్రెస్ పార్టీని పొలిమేర వరకు తరిమికొట్టాలని రైతు వేదికలో చేసిన విమర్శలకు గట్టిగా కౌంటర్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో రెండుసార్లు ఎంఎల్ఏగా గెలిచిన వ్యక్తి రైతులను మోసం చేస్తూ 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో పెళ్లిపాకల ప్రాజెక్టు అతిగతి లేదని, దళిత బంధు ఊసే లేదని, రైతులకు రుణమాఫీ లేదని, గ్రామాలలో 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో కనీసం నాలుగు గంటలకు కూడా ఉచిత విద్యుత్ రావడం లేదని నియోజకవర్గంలో రైతులు వర్షాలు పడక అల్లాడుతుంటే రైతులను పరామర్శించే దిక్కు కూడా లేదని అన్నారు. రైతుల పేరుమీద కరెంటు కొనుగోలు చేసి పరిశ్రమలకు సరఫరా చేసి డబ్బులు తీసుకుంటూ సిఎం కెసిఆర్ రైతులను మోసం చేస్తున్నారని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ నేతలు



వక్రీకరిస్తున్నారని విమర్శించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం చేసిన విషయాన్ని బిఆర్ఎస్ నేతలు మరిచిపోయారా అని ప్రశ్నించారు. సబ్జెక్టు తెలియకుండా మంత్రి కెటిఆర్ పిలుపు నివ్వారంటూ ధర్నాలు, నిరసనలకు దిగడం అవివేకమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓటమి భయంతోనే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని వైఎస్ఆర్ హయాంలో రూ.11వేల కోట్ల విద్యుత్ బకాయిలు మాఫీ చేశారన్నారు. ఆనాడు పంటలకు మద్దతు ధర, సబ్సిడీపై సర్కారు అన్నింటిలో కోతలు పెడుతూ పైకి రైతులపై ప్రేమ చూపిస్తున్నట్లు నటిస్తోందని ఎద్దేవా చేశారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామంటూ, రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు బినామి పేర్లతో భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చిన్నఅడిశర్లపల్లి ఎంపిటిసి సుమలత భాస్కర్, పెండ్లిపాకల మాజీ ఎంపిటి మహేష్, చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ శ్రీరాములు, కోల్ముంతల్ పహాడ్ సర్పంచ్ రవినాయక్, వర్ధమాని గూడెం సర్పంచ్ శంకర్‌నాయక్, చింతకుంట్ల సర్పంచ్ రుద్రమ్మ, శ్రీను, కొర్రతండా సర్పంచ్ లచ్చిరాం నాయక్, దేవరోని తండా సర్పంచ్ రాకేష్, వార్డు సభ్యులు శోభాశంకర్‌గౌడ్, వర్ధమాని గూడెం ఉపసర్పంచ్ జానకమ్మ జగదీష్, యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ నాయక్, యువజన నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్; వెంన్న, ఉపేందర్ రెడ్డి, సుఖ్య నాయక్, వాలు నాయక్, గిరి నాయక్, సురేష్; యువజన కాంగ్రెస్ నాయకులు పాక అనిల్, అభిషేక్ నాయక్, అంబేద్కర్, విట్టల్, రాందాస్, గణేష్, రమేష్, శ్రీను, ఎల్లయ్య, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమవీరుడు మంత్రి జగదీష్‌రెడ్డి

## ....ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చందంపేట,18జూలై,(ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమవీరుడు, నల్లగొండ అభివృద్ధి ప్రధాత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండల కేంద్రంలో జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవీంద్రకుమార్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.నల్లగొండ అభివృద్ధి ప్రధాత,నిరంతరం ప్రజా సేవకు కృషి చేస్తూ నేనున్నానని అభయం ఇచ్చే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఆయన ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీకి రథసారధిగా వహిస్తూ జిల్లా రూపు రేఖలు మార్చిన మహోన్నత వ్యక్తి జగదీశ్వర్‌రెడ్డి అని,ఆయన కృషి పట్టుదలతోనే నేడు ప్రతి పక్ష పార్టీల కోటలు బీటలు పట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొడేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపలిన శ్రీనివాస్‌గౌడ్, గోసుల అనంతగిరి, కేతావత్ శంకర్ నాయక్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జూలై 18 (ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ కొరతలు లేకుండా 24గంటలు విద్యుత్ అందిస్తూ రైతుల కోసం, పరిశ్రమల కోసం విద్యుత్‌ను నిరంతరంగా సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయ సాధకుడు గుంటకంట్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్; రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, సర్పంచులు భీమ్‌సింగ్, రమావత్ రాములు నాయక్, బద్దు నాయక్, రమావత్ తులసీరాం, రావుల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, వార్డు సభ్యులు గుమ్మడవెల్లి జనార్ధన్, బూడిద మల్లేష్, బిపిఎం షేక్ జహంగీర్, మేర శ్రీనివాస్, ముదావత్ పాండునాయక్, సిద్దు, కోటేశ్ నాయక్, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముకుందాపురంలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*నిడమనూరు, జూలై 18 (ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గు ంతకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. బిఆర్ఎస్ నాయకులు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే ముఖ్య సలహా దారు సంపత్‌కుమార్ కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశ శంకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నూకల వెంకట రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ రామలింగయ్య, బిఆర్ఎస్ నాయకులు రామాం జయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో కార్మికుడు మృతి

*మిర్యాలగూడ క్రైం, జూలై 18 (ప్రభాతవార్త*

విద్యుత్‌షాక్‌తో విద్యుత్ ఒప్పంద కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళ వారం మిర్యాలగూడమండలం అలగడపలో చోటు చేసుకుంది. మిర్యాల గూడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అలగడప గ్రామానికి చెంది మంద మట్టయ్య(36) విద్యుత్ కాంట్రాక్టర్ కింద ఒప్పంద ప్రతి పదికన పనిచేస్తున్నాడు. కాగా గ్రామంలో ఉన్న రిలయన్స్ సెల్‌టవర్ ప్రాంగణంలో చెట్టు కొడుతుండగా విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. రిలయన్స్ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు మట్టయ్య విద్యుత్ కనెక్షన్ పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా జరిగి మట్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. చికిత్స నిమిత్తం పట్టణంలోని ఆసుపత్రికి తరలించగా మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని డిఈ కార్యాలయం వరకు తరలించిన బంధువులు అక్కడ నుండి అలగడప రియలెన్స్ టవర్ వద్దకు తరలించి ఆందోళన చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. త్రీపేస్ విద్యుత్ కనెక్షన్ ఇచ్చే క్రమంలో ఎల్‌సి తీసుకున్నారా లేదా అనేది అనుమానస్పదంగా ఉంది.




# టిడిపి మండల అధ్యక్షుడిగా దోమల వెంకన్న ఎంపిక

*మర్రిగూడ, జూలై 18 (ప్రభాతవార్త*



టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా దోమల వెంకన్నను ఎంపిక చేసినట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి అయిలయ్యయాదవ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా వంగాల సత్య నారాయణ రెడ్డి, గొల్లపూడి చిన్న, ప్రధాన కార ్యదర్శిగా పుప్పాల యాదయ్య, అధికార ప్రతినిధిగా ఎండి షర్ఫుద్దీన్, కోశాధికారిగా మహేశ్వరం మారమ్మ, కార్య నిర్వాహక కార్యదర్శిగా బురే మల్లేష్, మునగాల శ్రీనివాసరావు, కార్య దర్శులుగా శేకోజు యాదగిరిచారి, గునగంటి శ్రీరాములును కార్యవర్గ సభ్యులుగా అయిలి పర్వతాలు, కొట్టం జంగయ్య, కాసమల్ల ముత్యాలు, పురా భూపతయ్య, దేనావత్ గణేష్, కర్నాటి యాదగిరి, ఆలకుంట శ్రీను, బూరుగు యాదయ్యలను ఎంపిక చేసినట్లుల అయిలయ్యయాదవ్ తెలిపారు.

# ఘనంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*మర్రిగూడ, జూలై 18 (ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతక ంట్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన ్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, ఎంపిటిసి సిలివేరు విష్ణు, నాయకులు యాదయ్య, వెంకటయ్య, కొల్కులపల్లి యాదయ్య, పందుల రాములు, చెరుకు శ్రీరాములు, ఎడ్ల శ్రీరాములు, బాలం శ్రీను, పందుల కృష్ణ, రఘు, రాపోలు యాదగిరి, కొంపల్లి నాగరాజు, జయప్రసాద్, వట్టికోటి శేఖర్, కార్తీక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానం ఫిర్యాదు స్వీకరణ

*చండూరు,18జూలై,(ప్రభాతవార్త:*

చండూరు ఎంపిపి పల్లె కళ్యాణిరవికుమార్‌పై సొంత పార్టీ ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మానం ఫిర్యాదును మంగళవారం ఆర్‌డివోకు అందజేశారు. గత కొంత కాలంగా రెండుమూడు సార్లు ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించని అధికారులు ఎట్టకేలకు మంగళవారం ఎంపిటిసిల నుండి అవిశ్వాస తీర్మానం ఫిర్యాదులు స్వీకరించారు. కాగా మండలంలో మొత్తం 11మంది ఎంపిటిసిలు ఉండగా , బిఆర్ఎస్‌కు 7గురు,బిజెపికి ముగ్గురు ఎంపిటిసిలు ఉన్నారు. వైస్ ఎంపిపి మండడి నర్సింహారెడ్డి చనిపోవడంతో ఒక్కస్థానం ఖాళీగా ఉంది.



## శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి






ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

శిక్షణా కార్యక్రమాలను ఓటర్ నమోదు అధికారులు, సహాయ అధికారులు, బిఎల్ఓలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నల్లగొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాపూరిత వాతావరణంలో నిర్వహించాలంటే తప్పులు లేని, పారదర్శక ఓటర్ జాబితాను రూపొందించాలన్నారు. ఓటర్ జాబితా తయారీలో బూత్ లెవెల్ ఆఫీసర్ల పాత్ర కీలకమన్నారు. బిఎల్ఓలు ఓటర్ జాబితా సవరణకు ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటర్‌ను ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు శిక్షణను సీరియస్‌గా తీసుకోవాలని, శిక్షణ పొందాక టెస్ట్ ఎవల్యూషన్ నిర్వహించాలన్నారు. జూలై 19 నుంచి 21వ తేదీ వరకు బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లకు మండల స్థాయిలో శిక్షణ ఇస్తారని, 21 నాటికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓలు రవి,చెన్నయ్య, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## పనులలో వేగం పెంచాలి - జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు



సూర్యాపేట,జులై 18, ప్రభాతవార్త: మెడికల్ కాలేజీ ఆవరణ సుందరంగా తీర్చిదిద్దాలిజిల్లా కేంద్రంలో ఈ నెల 24న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభం ప్రభుత్వ కార్యాలయాల పనులలో వేగం పెంచి ప్రారంభోత్సవనికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు. మంగళవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, పోలీస్ కార్యాలయం, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సమీకృత మార్కెట్ లను జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా వైద్య కళాశాలను సుందరంగా తీర్చిదిద్దాలని కళాశాల ఆవరణలో పూల మొక్కలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన జిల్లా పోలీసు కార్యాలయంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఎక్కడ అపరిశుభ్రంగా ఉండకూడదని తెలిపారు. ముఖ్యంగా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటించి పచ్చదనంతో ప్రణమిల్లాల న్నారు. వెజిటేరియన్ మార్కెట్ నందు ఆకుకూరలు, కాయగూరలు పైన పెట్టుకొని అమ్ముకునే విధంగా ఏర్పాటు చేస్తున్న స్టాండ్లను కలెక్టర్లు పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో సరికొత్త మొక్కలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డిని ఆదేశించారు. అనంతరం సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ,డిటిఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శిం చారు. ఆర్డీవో కార్యాలయంలో సెక్షన్ల వారిగా ఉన్న గదులను పరిశీలించారు. సిబ్బంది వివరాలను కార్యాలయ సూపరిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయం ఫర్నిచర్, ఫైల్స్ , బిల్లులను ఒక క్రమ పద్ధతిలో నూతన కలెక్టరేట్ కార్యాక్రమంలో మార్చుకోవాలని డిటిఓ రవికు మార్‌కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట,జులై 04, ప్రభాతవార్త

హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హైదరాబాద్ లోఆయన నివాసంలో ఉమ్మడి జిల్లా నాయకులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి తో కేకు కట్ చేపించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొద్ది సమయం లోనే ఎంతో అభివృద్ధి చేశారని ఇలాంటి మంత్రి ఉండడం అదృష్టమని అన్నారు. నిరంతరం ప్రజల యొక్క బాగోగులు చూసుకుంటూ ప్రజల కష్టాల తీర్చడం కోసం అనుక్షణం పర్యటన చేస్తూనే ఉంటారు అని. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. వేడుకలలో పాల్గొన్న శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,నల్లగొండ, సూర్యాపేట,యాదాద్రి భోనగిరి జడ్ పి చైర్మన్ లు బండా నరేందర్ రెడ్డి,గుజ్జ దీపికా యుగందర్ రావు,ఎలిమినేటి సందీప్ రెడ్డి లతో పాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,శాసనమండలి సభ్యులు యం సి కోటిరెడ్డి,తక్కెళ్లపల్లి రవీందర్ రావు,శాసనసభ్యులు గాధరి కిశోర్ కుమార్,కంచర్ల భూపాల్ రెడ్డి,ఫైళ్ల శేఖర్ రెడ్డి,రవీంద్ర నాయక్,శానంపూడి సైదిరెడ్డి,బొల్లం మల్లయ్య యాదవ్,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ఎన్.భాస్కర్ రావు,చిరుమర్తి లింగయ్య, గొంగిడి మహేందర్ రెడ్డి,నోముల బగత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ



నల్లగొండటౌన్ జూలై 18 ప్రభాతవార్త : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లక్ష్మిగార్డెన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే భారీ గజమాలతో ఘనంగా సనా మ్మానించారు. క్రైస్తవ మత పెద్దలు సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార ్యకర్తలు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్ట ర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ కె.అపూర్వారావ్ మం త్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, రాజ ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్, నకిరెకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ ్య, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర మ్న్ రేగట్టె మల్లికార్జు న్‌రెడ్డి స్థానిక కౌన్సి లర్లు, నాయకులు పాల్గొన్నారు.



## సొంత గూటికి (కాంగ్రెస్)లో చేరనున్న పోటోళ్ల శ్యామ్‌గౌడ్?



బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేసి ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన పోటోళ ్ల శ్యామ్‌గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరనున్నట్లు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బిజెపి పార్టీలో తన రాజకీయ గురువు రాజగోపాల్‌రెడ్డితో పాటు జిల్లా బాలక్రిష్ణారెడ్డితో కలిసి కొనసాగినప్పటికీ, పార్టీలో తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో పాటు, జిల్లా వ్యాప్తంగా పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన వేళ కాంగ్రెస్‌లోకి చేరాలన్న ఆలోచనలో ఉన్నట్లు అనుచరుల ద్వారా తెలియవచ్చింది. కాంగ్రెస్ పార్టీలో మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతూనే జెడ్పీటిసి పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన నాయకుడు బిజెపి పార్టీలో తనకు అసంతృప్తి మిగిలినట్లు శ్యామ్‌గౌడ్ అనుచరులు చెబుతున్నారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరేందుకు శ్యామ్‌గౌడ్ తనుచరులతో పెద్ద ఎత్తున ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా త్వరలోనే కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరనున్నట్లు దానికి ముహూర్తం కూడా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఎవరి సమక్షంలో ఎప్పుడు చేరనున్నది ఒకటి.. రెండు రోజుల్లో తేలనున్నట్లు సమాచారం.

## జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ప్రభుత్వ విప్ సునీతకు వినతిపత్రం అందజేసిన జేఏసీ నాయకులు



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని చేస్తున్న సమ్మెకు ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని సమ్మె జేఏసీ నాయకులు మంగళవారం తన నివాసానికి వెళ్ళి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మె జేఏసీ నాయకులు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ సమ్మెలో భాగంగా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రారంభించి మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది గ్రామపంచా యతీ కారోబార్లు, సిబ్బంది పనిచేస్తున్నారని, పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, డ్రైవర్లు, కారోబార్‌లు, బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరిలో పనిచేస్తున్న వారికి పనికి తగ్గ వేతనాలు చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియామించాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51ను తీసుకువచ్చి మల్టీ పర్పస్ విధానాన్ని అమలు చేస్తుందని, గ్రామంలో చెత్త చెదారం, జంతు కలేభరాలు, కుళ్ళిపోయిన శవాలను తొలగిస్తూ మురికి కాల్వలను శుభ్రం చేస్తూ జీవితాంతం వెట్టి చాకిరి చేయాల్సి వస్తుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులందరికి కనీసం వేతనం పే స్కేల్ ప్రకారం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ దాసరి పాండు, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జేఏసీ జిల్లా కన్వీనర్లు గడ్డం ఈశ్వర్, కొల్లూరు ఆంజనేయులు, స్వామి, మండల జేఏసీ అధ్యక్షులు డీ.రామనర్సయ్య, ఉపాధ్యక్షులు బి.బాలరాజు, ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, బి.నర్సింహా, సహాయ కార్యదర్శి ఎన్.నర్సింహులు, కోశాధికారి స్వామిదాస్, ఏ.నవీన్, కార్యవర్గ సభ్యులు జీ.స్వప్న, జగత్‌రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.